www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక
epaper.aakshitha.com
akshithanews
akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 236 | మంగళవారం 30, ఏప్రిల్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ హైదరాబాద్ ఖమ్మం వరంగల్ మహబూబ్‌నగర్ అమరావతి | పేజీలు : 8, + ట్యాబ్ 8 వెల : రూ.5.00

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం




# ఓయూలో తాగు నీటి, విద్యుత్ కొరత..

## రేవంత్ రెడ్డిపై కేసీఆర్ ఫైర్

**హైదరాబాద్:** అక్షిత ప్రతినిధి :



ఉస్మానియా యూనివర్సిటీలో తాగు నీటి, విద్యుత్ కొరత కారణంగా విద్యార్థులు గత నాలుగైదు రోజుల నుంచి ఆందోళన బాట పట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తెలంగాణలో గత నాలుగు నెలలుగా విద్యుత్, సాగునీరు, తాగునీటి సరఫరాపై సీఎం, డిప్యూటీ సీఎం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కేసీఆర్ ట్వీట్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ జారీ చేసిన నోటీసులే తాగునీటి, విద్యుత్ కొరతకు నిదర్శనమని కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణలో విద్యుత్, తాగు, సాగునీరు ఎద్దడి ఉన్నమాట వాస్తవం అని కేసీఆర్ స్పష్టం చేశారు. కరెంట్ కొరత, తాగునీటి ఇబ్బంది కారణంగా విద్యార్థులు హాస్టళ్లను ఖాళీ చేసి ఇంటికి వెళ్లిపోవాలని ఓయూ చీఫ్ వార్డెన్ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. విద్యుత్, తాగునీటి కొరత కారణంగా విద్యార్థులు ఓయూలో ధర్నా చేపట్టారు.

# మోడీని నమ్ముకుంటే మోసపోవడమే

- గత గ్యారెంటీలకే దిక్కులేదు
- కొత్త గ్యారెంటీల్లో నమ్మకం లేదు
- కర్నాటక ప్రచారంలో సిఎం రేవంత్

మోడీ ఇచ్చిన గ్యారెంటీలకు దిక్కులేదు..కొత్తగా ఆయన చెప్పే గ్యారెంటీలేమిటని సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. ఐదు గ్యారంటీలను అమలు చేసిన ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వమన్నారు. తెలంగాణలోనూ ఆరు గ్యారంటీల్లో ఐదు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేసుకున్నామని చెప్పకొచ్చారు. పదేళ్లలో మోదీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ అమలు చేయలేదని విమర్శించారు.



వార్త 2లో



## బిఆర్ఎస్‌కు గుత్తా ఫ్యామిలీ షాక్ కాంగ్రెస్‌లో చేరిన అమిత్‌రెడ్డి

వివరాలు 2లో.

లోక్‌సభ ఎన్నికల వేళ తెలంగాణలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. బీఆర్ఎస్ వీడుతున్న నేతలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ గూటికి చేరుకుంటున్నారు. తాజాగా గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు అమిత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు.



## మాదిగలను మోసం చేసిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ద్రోహంపై 4న దీక్ష: మందకృష్ణ

వివరాలు 2లో.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలను మోసం చేశారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మండిపడ్డారు. రేవంత్ మాదిగలకు చేసిన ద్రోహంపై మే 4న దీక్ష చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.



వార్త 2లో

# ప్రజాసేవకే దేవుడు నన్ను పంపాడు

## నిరంతర ప్రజాసేవే లక్ష్యం ఇంటర్వ్యూలో ప్రధాని మోడీ

సేవ చేయటం కోసం ప్రత్యేక ఉద్దేశంతో ఆ దేవుడే నన్ను పంపించాడని ప్రధాని మోదీ అన్నారు. సర్వ శక్తిమంతుడు అయిన ఆ దేవుడు.. ప్రజలకు సేవ చేయటం కోసం నన్ను పంపించాడు.. లేకపోతే నాకు ఇంత శక్తి ఎక్కడి నుంచి వస్తుందన్నారు ప్రధాని మోదీ. నా దృఢ సంకల్పానికి మూలం దేవుడు ఇచ్చిన బహుమానం కావొచ్చు.. తనను ఓ లక్ష్యంతో పంపి ఉండొచ్చు అన్నారు ప్రధాని మోదీ.



## కేటీఆర్ ఓ డ్రామా ఆర్టిస్ట్

బండి సంజయ్ విమర్శలు

వార్త 2లో

వివరాలు 2లో..



## సిఎం రేవంత్‌కు ఢిల్లీ పోలీసులు సమన్లు

### మే1 విచారణకు రావాలని ఆదేశాలు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సోమవారం ఢిల్లీ పోలీసులు సమన్లు పంపారు. కేంద్ర మంత్రి అమిత్‌షాకు సంబంధించిన ఫేక్ వీడియోల కేసులో రేవంత్‌కు సమన్లు పంపిన పోలీసులు, మే 1న విచారణకు రావాలని కోరారు.

## ఎన్నికలు వచ్చినప్పుడల్లా బెదిరింపులు

ఇడి, సిబిఐ, ఐటి సంస్థలతో దాడులు ఢిల్లీ పోలీసుల నోటీసులపై రేవంత్ స్పందన

# రిజర్వేషన్లు తీసేస్తే బీజేపీ నేతలను తరిమి కొడతారు: మంత్రి ప్రభాకర్

**హైదరాబాద్:** అక్షిత ప్రతినిధి :

కేంద్రంలో మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు ఎత్తివేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. కులగణనకు బీజేపీ వ్యతిరేకమని చెప్పారు. రిజర్వేషన్లను బీజేపీ వ్యతిరేకిస్తోం దన్నారు. రిజర్వేషన్లు ముట్టు కుంటే బీజేపీ నేతలు మాడిమసై పోతారని వార్నింగ్ ఇచ్చారు. రిజర్వేషన్లు తీసేస్తే బీజేపీ నేతలను తరిమి కొడతారని హెచ్చరించారు. బీజేపీ నేతలు వాళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని మందలించారు. రిజర్వేషన్లు తీసే ఆలోచన ఉన్న బీజేపీ నేతలని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీలకు బీజేపీ ఏం చేసిందో కిషన్ రెడ్డి, బండి సంజయ్ చెప్పాలని డిమాండ్ చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో మోదీ 400 ఎంపీ సీట్లు ఎందుకు అడుగుతున్నారని ప్రశ్నించారు. దళి తులకు, బలహీ న వర్గాలకు మోదీ ఏం న్యాయం చేయలేదని విరుచుకు పడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో మంత్రి ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ... రిజర్వేషన్లకు ఆర్ఎస్ఎస్ వ్యతిరేకమన్నారు.



దెబ్బ తగిలిందనే ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ బయటకు వచ్చి స్టేట్మెంట్ ఇచ్చారని చెప్పుకొచ్చారు.

# బీఆర్ఎస్ పాలనలో జోకర్ గాళ్ళు, బ్రోకర్ గాళ్ళు

## కాంగ్రెస్ కార్నర్ మీటింగ్‌లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి

పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా చేర్యాల పట్టణంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మద్దతుగా కార్నర్ మీటింగ్ జరిగింది. ఈ మసమావేశంలో ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి , జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.



వార్త 2లో

## రాజ్‌నాథ్ సింగ్ నామినేషన్ దాఖలు

**లక్నో,** అక్షిత ప్రతినిధి :



బిజెపి సీనియర్ నేత రాజ్‌నాథ్ సింగ్ సోమవారం లక్నో లోక్‌సభ స్థానం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కేంద్ర రక్షణ మంత్రితో కలిసి నామినేషన్ దాఖలు చేసేందుకు కలెక్టరేట్‌కు చేరుకున్నారు. లక్నో నుంచి మూడోసారి ఎన్నిక కావాలనుకుంటున్న సింగ్, ఇతర పార్టీల సీనియర్ నేతలు బిజెపి ప్రధాన కార్యాలయం నుంచి ఊరేగింపుగా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి గతంలో ప్రతిష్టాత్మకమైన లక్నో నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. లక్నోలో ఐదో దశలో మే 20న పోలింగ్ జరగనుంది.

# బిఆర్ఎస్‌కు గుత్తా ఫ్యామిలీ షాక్

## కాంగ్రెస్‌లో చేరిన అమిత్‌రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

లోక్‌సభ ఎన్నికల వేళ తెలంగాణలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. బీఆర్ఎస్ వీడుతున్న నేతలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ గూటికి చేరుకుంటున్నారు. తాజాగా గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు అమిత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ దీప్‌దాస్ మున్షి నాయకత్వంలో ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఎప్పటి నుంచో నలుగుతున్న విషయానికి ఇప్పుడు క్లారిటీ వచ్చింది. బీఆర్ఎస్‌లో ఉంటున్న గుత్తా ఫ్యామిలీ ఎట్టకేలకు కాంగ్రెస్ గూటికి చేరింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ టికెట్ ఆశించి భంగపడ్డ గుత్తా ఫ్యామిలీ కనీసం లోక్‌సభ ఎన్నికల్లోనైనా టికెట్ వస్తుందని భావించారు. అయితే అనూహ్యంగా అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడంతో లెక్కలు పూర్తిగా మారిపోయాయి. అప్పటి వరకు లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి సిద్ధమైన గుత్తా సుఖేందర్ రెడ్డి కుమారుడు అమిత్ రెడ్డి యూ టర్న్ తీసుకున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే ఉద్దేశం తనకు లేదని నేరుగా అధినాయకత్వానికి చెప్పేశారు. అప్పటి నుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారు. చివరకు కాంగ్రెస్ పార్టీలే చేరిపోయారు.

# మాదిగలను మోసం చేసిన రేవంత్ రెడ్డి

## కాంగ్రెస్ ద్రోహంపై 4న దీక్ష: మందకృష్ణ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలను మోసం చేశారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ మండిపడ్డారు. రేవంత్ మాదిగలకు చేసిన ద్రోహంపై మే 4న దీక్ష చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇవాళ మంద కృష్ణ మీడియాతో మాట్లాడారు.రేవంత్ రెడ్డి రాజకీయ ఎదుగుదలకు మాదిగలు ప్రధాన పాత్ర పోషించారు అని మంద కృష్ణ తెలిపారు. తన గెలుపునకు మాదిగలు సహకారం అందించారని స్వయంగా రేవంత్ చెప్పారు. రేవంత్ రెడ్డి వల్ల మోత్కుపల్లి నర్సింహులకు తీవ్ర అవమానం జరిగింది. తెలంగాణలో కాంగ్రెస్ నుంచి మాదిగలకు ప్రాధాన్యం లేకుండా పోతుంది. మాలలతో కుమ్మక్కై మాదిగలకు రేవంత్ అన్యాయం చేస్తుండు. కడియం కులం గురించి విచారణ జరపాలని గతంలో రేవంత్ అన్నాడు. వరంగల్‌లో ఎంతో మంది మాదిగ జాతి నాయకులు ఉండగా, కడియం కావ్యకు టికెట్ ఎందుకు ఇచ్చారు..? తెలంగాణలో ఉండే మాదిగలు పార్టీలకతీతంగా కాంగ్రెస్ పార్టీపై నిరసన తెలపాలి. రేవంత్ మాదిగలకు చేసిన ద్రోహంపై మే 4న దీక్షకు పిలుపునిస్తున్నాం. రేవంత్ రెడ్డి రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదు అని మందకృష్ణ మాదిగ హెచ్చరించారు.

# ప్రజాసేవకే దేవుడు నన్ను పంపాడు

## నిరంతర ప్రజాసేవే లక్ష్యం

## ఇంటర్వ్యూలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

సేవ చేయటం కోసం ప్రత్యేక ఉద్దేశంతో ఆ దేవుడే నన్ను పంపించాడని ప్రధాని మోదీ అన్నారు. సర్వ శక్తిమంతుడు అయిన ఆ దేవుడు.. ప్రజలకు సేవ చేయటం కోసం నన్ను పంపించాడు.. లేకపోతే నాకు ఇంత శక్తి ఎక్కడి నుంచి వస్తుందన్నారు ప్రధాని మోదీ. నా దృఢ సంకల్పానికి మూలం దేవుడు ఇచ్చిన బహుమానం కావొచ్చు.. తనను ఓ లక్ష్యంతో పంపి ఉండొచ్చు అన్నారు ప్రధాని మోదీ. ఓ ఇంటర్వ్యూలో మోదీ తన దైవారాధన గురించి మాట్లాడారు. నాకు ఇద్దరు దేవుళ్లు.. ఒకరు కనిపించని సర్వశక్తిమంతుడు అయిన భగవంతుడు.. మరొకరు ప్రజలు. ఈ ప్రజలకు సేవ చేయటానికి నాకు ఇంత శక్తి ఆ దేవుడు ఇస్తే.. నిరంతరం లక్ష్యం కోసం పని చేయటానికి ఈ ప్రజలే నాకు శక్తినిస్తున్నారని అభిప్రాయపడ్డారు మోదీ. జాతీయ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు మోదీ.కఠినమైన సమయాల్లో ఎలా నిర్ణయాలు తీసుకుంటారని ఇంటర్వ్యూలో మోదీని ప్రశ్నించగా.. తాను ఏం చేసిన దైవిక స్ఫూర్తితోనే చేస్తానని ఆయన అన్నారు. మీరు ఆశ్చర్య పోయినట్లుగానే తాను కూడా అప్పుడప్పుడు ఈ పని నేను ఎలా చేయగలిగానని ఆశ్చర్యపోతానని మోదీ అన్నారు. తన వెనుక దేవుడి ఉండి కఠినమైన సమయాల్లో నిర్ణయాలు తీసుకునే శక్తి ప్రసాదిస్తాడని ప్రధాని వివరించాడు. తాను కఠినమైన నిర్ణయాలు తీసుకోనని, సరైన నిర్ణయాలే తీసుకుంటానని ఇంటర్వ్యూలో చెప్పారు.తన దృఢ సంకల్పం దేవుడిచ్చిన గిఫ్ట్ అని అన్నారు. ఏలాంటి రాజకీయ నేపథ్యంలోని పేద కుటుంబంలో పుట్టి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి నాయకుడిని కావడం ఏంటని.. నిజంగా వింతగా అనిపిస్తుందని ఆయన చెప్పుకొచ్చారు. తన తల్లి చదువుకోలేదని, రాజకీయ నేపథ్యం కూడా లేదని అలాంటి పరిస్థితుల నుంచి దేవుడు తనను ప్రజలకు సేవచేయడానికే పుట్టించాడని మోదీ వివరించాడు. 140 కోట్ల దేవుళ్లను ఆయన పూజిస్తానని ఇంటర్వ్యూలో అన్నారు. వారే నాకు ఇంత శక్తిని ప్రసాదిస్తారని ప్రధాని చెప్పుకొచ్చారు.

# బీఆర్ఎస్ పాలనలో జోకర్ గాళ్ళు, బ్రోకర్ గాళ్ళు

## కాంగ్రెస్ కార్నర్ మీటింగ్‌లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి

**సిద్దిపేట, అక్షిత ప్రతినిధి :**

పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా చేర్యాల పట్టణంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మద్దతుగా కార్నర్ మీటింగ్ జరిగింది. ఈ మసమావేశంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో జోకర్ గాళ్ళు, బ్రోకర్ గాళ్ళు ఎక్కువని విమర్శించారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామలో దొంగ ఓట్లతో గెలించడని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌తో, గతంలో బీఆర్ఎస్ గెలవడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ కొనసాగుతోందన్నారు.చేర్యాల ప్రజలు డివిజన్ స్థాయి పనులకు పలు దిక్కులకు వెళ్లడం వల్ల ఇక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిలో హరీష్ రావు జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సోనియాగాంధీని ఒప్పించి తెచ్చిన దానిలో తన పాత్ర ఉందని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని 100? అమలు చేయడం కోసం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు కృషి చేస్తున్నారన్నారు. రేషన్ కార్డులు,పెన్షన్లు ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. గతంలో ఎంపీగా ఉన్న రోజుల్లో ప్రతి గ్రామానికి మంచినీళ్లు కోసం బోరులు వేయడం జరిగిందని.. అలాగే వృద్ధులకు ఉచిత అనాథ ఆశ్రమం నిర్మించానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు.

# కెటిఆర్ ఓ డ్రామా ఆర్టిస్ట్

## బండి సంజయ్ విమర్శలు

**కరీంనగర్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో బీఆర్ఎస్ వర్సెస్ బీజేపీ రాజుకుంటోంది. ఇరు పార్టీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్ ఒక డ్రామా ఆర్టిస్ట్ అని.. ఆయనకు ఒకప్పుడు వేసుకునేందుకు బట్టలు కూడా ఉండేవి కావని ఎద్దేవా చేశారు. తనను గాలి తిరుగుడు అనడంపై బండి సంజయ్ మండిపడ్డారు. 'నీ అయ్య లేకపోతే నీ బతుకు ఏంది?' అని కేటీఆర్‌ను నిలదీశారు. తాను జనం కోసం పోరాడానని.. కేటీఆర్ అమెరికాలో చిప్పలు కడిగాడని విమర్శించారు. ఎన్నికలు వస్తేనే కేంద్ర పాలిత ప్రాంతం గుర్తుకు వస్తుందన్నారు. 'నీ అవినీతిని బయట పెడుతానన్నారు. ఇప్పటికే నీ చెల్లె జైలుకు పోయింది. మేం రాముడి వారసులం. మీరు బాబర్ వారసులు' అంటూ కేటీఆర్‌పై బండి సంజయ్ విరుచుకుపడ్డారు.

# మోడీని నమ్ముకుంటే మోసపోవడమే

## గత గ్యారెంటీలకే దిక్కులేదు

## కొత్త గ్యారెంటీల్లో నమ్మకం లేదు

## కర్నాటక ప్రచారంలో సిఎం రేవంత్

**బెంగళూరు, అక్షిత ప్రతినిధి :**



మోడీ ఇచ్చిన గ్యారెంటీలకు దిక్కులేదు..కొత్తగా ఆయన చెప్పే గ్యారెంటీలేమిటని సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. ఐదు గ్యారంటీలను అమలు చేసిన ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వమన్నారు. తెలంగాణలోనూ ఆరు గ్యారంటీల్లో ఐదు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేసుకున్నామని చెప్పుకొచ్చారు. పదేళ్లలో మోడీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ అమలు చేయలేదని విమర్శించారు. నల్లధనాన్ని తెచ్చి ప్రజల ఖాతాల్లో వేస్తామని మోడీ మోసం చేశారన్నారు.కర్ణాటకలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన కొనసాగుతోంది. ఈ సందర్భంగా గుర్మిట్కల్‌లో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతో కలిసి ఎన్నికల ప్రచారసభలో సీఎం పాల్గొని ప్రసంగించారు. ఇక్కడి నుంచి తొమ్మిదిసార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు ఎంపీగా ఖర్గే కొనసాగారన్నారు. 1972లో మొదటిసారిగా ఎన్నుకున్న మల్లికార్జున ఖర్గే... ఏఐసీసీ అధ్యక్షుడుగా ఇప్పుడు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. గుర్మిట్కల్ ప్రజల ఆశీర్వాదం వల్లే ఆయన ఈ స్థాయికి చేరుకున్నారని తెలిపారు. ఇక్కడి ప్రజలు ఇచ్చిన స్ఫూర్తితో కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. 40 కోట్ల ఖాతాలు తెరిపించిన మోదీ... ఒక్క పైసా కూడా పేదల ఖాతాల్లో వేయలేదన్నారు. కర్ణాటక నుంచి 26 ఎంపీలను ఇస్తే... మోదీ కర్ణాటకకు ఇచ్చింది ఒకటే కేబినెట్ పదవన్నారు. మోదీ కర్ణాటకకు ఇచ్చింది ఏమీ లేదని.. ఖాళీ చెంబు తప్ప అంటూ విరుచుకుపడ్డారు. కరువు వస్తే కనీసం బెంగుళూరుకు నీళ్లు కూడా ఇవ్వలేదన్నారు. నరేంద్ర మోదీ ప్రజలను నమ్మించి మోసం చేశారని.. అలాంటి మోదీని ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు అండగా ఉండే కాంగ్రెస్‌ను గెలిపించుకోవా లని కోరారు. సమర్థుడు, ప్రజల కోసం కొట్లాడే వారికే ఓటువేసి గెలిపించాలన్నారు. ఇక్కడ కాంగ్రెస్‌కు ఒక్క ఓటు వేస్తే... ఇక్కడున్న ముగ్గురు నాయకులు ప్రజలకు సేవ చేస్తారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేసేందుకే మోదీ 400 సీట్లు కావాలంటున్నారన్నారు. రిజర్వేషన్లు కావాలనుకుంటే కాంగ్రెస్‌కు ఓటు వేయాలన్నారు. ఖర్గే నేతృత్వంలో కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. లక్ష మెజారిటీతో ఇక్కడ కాంగ్రెస్ ను గెలిపించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# సిఎం రేవంత్‌కు ఢిల్లీ పోలీసులు సమన్లు

## మే1 విచారణకు రావాలని ఆదేశాలు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సోమవారం ఢిల్లీ పోలీసులు సమన్లు పంపారు. కేంద్ర మంత్రి అమిత్‌షాకు సంబంధించిన ఫేక్ వీడియోల కేసులో రేవంత్‌కు సమన్లు పంపిన పోలీసులు, మే 1న విచారణకు రావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన ఉపయోగించిన ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్‌ను సైతం విచారణకు తీసుకురావాలని సమన్లలో పేర్కొన్నారు. హోంమంత్రిత్వ శాఖ, బీజేపీ పార్టీ ఫిర్యాదు మేరకు ఢిల్లీ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రేవంత్‌కు పోలీసులు సమన్లు పంపడం చర్చనీయాంశంగా మారింది. ఢిల్లీ పోలీసుల ప్రత్యేక బృందం ఐటీ చట్టంలోని నిబంధనల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఇదిలా ఉండగా.. అమిత్ షా ఇటీవల తెలంగాణ పర్యటించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ప్రసంగిస్తూ బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగ విరుద్ధమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీకు చెందిన ఆ హక్కులను తిరిగి వారికే ఇచ్చేస్తామని హామీ ఇచ్చారు. అయితే, షా ప్రసంగాన్ని పలువురు వక్రీకరించి.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పినట్లు ఎడిట్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. దీనిపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. మరోవైపు ఫేక్ వీడియోపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సైతం స్పందించింది. ఈ మేరకు నకిలీ వీడియోలపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. హోంశాఖ ఫిర్యాదు మేరకు ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపింది.

# ఎన్నికలు వచ్చినప్పడల్లా బెదిరింపులు

## ఇడి, సిబిఐ, ఐటి సంస్థలతో దాడులు

## ఢిల్లీ పోలీసుల నోటీసులపై రేవంత్ స్పందన

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఢిల్లీ పోలీసులు సమన్లు జారీ చేయడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేంద్రమంత్రి అమిత్ షా డీప్ ఫేక్ వీడియో కేసులో భాగంగా సీఎం రేవంత్‌కు సమన్లు జారీ అయ్యాయి. అయితే నోటీసులపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. 'బీజేపీపై పోరాటం చేసే వారికి అమిత్ షా నోటీసులు ఇస్తున్నారు. సోషల్ మీడియాలో బీజేపీని ప్రశ్నించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రినైనా నాకు, గాంధీ భవన్ నేతలకు ఢిల్లీ పోలీసులు నోటీసులు ఇస్తున్నారు' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా మోదీ ప్రభుత్వం ఈడీ, సీబీఐ, ఐటీ అధికారులను పంపిస్తున్నారని చెప్పారు. కాగా.. ఈ కేసులో మే 1న హాజరుకావాల్సిందిగా ఢిల్లీ పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. రిజర్వేషన్లు రద్దు చేస్తున్నారని అమిత్ షా పేరుతో ఓ ఫేక్ వీడియోను కాంగ్రెస్ పార్టీ వైరల్ చేసింది. ఫేక్ వీడియోపై కేంద్ర హోం శాఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు ఢిల్లీ పోలీసులు హైదరాబాద్ వచ్చారు.. కేంద్ర హోంశాఖకు బీజేపీ కంప్లయింట్ చేయటంతో.. విచారణ కోసం ఆఘమేఘాలపై హైదరాబాద్ వచ్చారు బీజేపీ కేంద్ర మంత్రి అమిత్ షా.. తెలంగాణలోని ఓ బహిరంగ సభలో రిజర్వేషన్ల అంశంపై మాట్లాడారు.. ఆ వీడియోను ఎడిటింగ్ చేసి.. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు రద్దు చేస్తాం అన్న అర్థం వచ్చేలా వీడియో రిలీజ్ అయ్యిందని.. అది తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో సర్క్యులేట్ అయ్యిందని.. దీంతో నోటీసులు ఇచ్చినట్లు చెబుతున్నారు ఢిల్లీ పోలీసులు. అమిత్ షా తెలంగాణాలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడిన వీడియోని ఎడిట్ చేసిన వీడియో ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. సిద్దిపేటలో ఎన్నికల ప్రచారంలో ప్రసంగించిన అమిత్ షా.. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగ విరుద్ధమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీకు చెందిన ఆ హక్కులను తిరిగి వారికే ఇచ్చేస్తామని హామీ ఇచ్చారు. ఆ ప్రసంగాన్ని పలువురు వక్రీకరించి.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పినట్లు ఎడిట్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఢిల్లీ పోలీసుల ప్రత్యేక బృందం ఐటీ చట్టంలోని నిబంధనల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. విచారణలో భాగంగా హైదరాబాద్ లోని గాంధీ భవన్‌కు వచ్చిన ఢిల్లీ పోలీసులు.. కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జ్ మన్నె సతీష్ కు సీఆర్పీసీ 91 ప్రకారం నోటీసులు ఇచ్చారు. అమిత్ షా వీడియో ఎడిట్ చేసి వైరల్ చేసినందుకు తెలంగాణ బీజేపీ నేతలు కూడా సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఢిల్లీలో స్పెషల్ సెల్ పోలీసులు కేసు నమోదు చేశారు. కొందరికి సమాన్లు పంపారు. మే 1న విచారణకు హాజరుకావాలని పోలీసులు ఆదేశించారు.

# ముగిసిన నామినేషన్ల ఘట్టం

## 17 లోక్‌సభ స్థానాలకు 893 మంది నామినేషన్లు

**హైదరాబాద్,**

తెలుగు రాష్టాల్లో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి కీలకమైన నామినేషన్ ఉపసంహరణ గడువు ముగిసింది. అభ్యర్థుల తుది జాబితాను రిటర్నింగ్ అధికారులు విడుదల చేయనున్నారు. ఎపి వ్యాప్తంగా 175 శాసనసభ నియోజకవర్గాల మొత్తం 4,210 నామినేషన్లు, 25 లోక్‌సభ నియోజక వర్గాలకు 731 నామినేషన్లు దాఖలయ్యాయి. తెలంగాణలో 17 ఎంపి స్థానాలకు 625 నామినేషన్లు వచ్చాయి. ఇరు రాష్టాల్లో మే 13 న పోలింగ్ జరగనుంది. జూన్ 4 ఫలితాలు వెల్లడించనున్నారు. సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణకు సోమవారంతో గడువు ముగిసింది. ఆయా నియోజకవర్గాల్లో పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ఎన్నికల రిటర్నింగ్ అధికారులు విడుదల చేయనున్నారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు మే 13వ తేదీన పోలింగ్ జరగనుంది. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు 893 మంది నామినేషన్లు దాఖలు చేశారు. వారిలో 271 మంది అభ్యర్థుల నామినేషన్లను అధికారులు తిరస్కరించారు. మిగిలిన 622 మంది అభ్యర్థుల నామినేషన్లను ఆమెదించారు. ఏప్రిల్ 26న నామినేషన్లను పరిశీలించారు. అత్యధికంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గం పరిధిలో 114 నామినేషన్లు దాఖలయ్యాయి. ఆ తర్వాత చేవెళ్లలో 66 మంది, పెద్దపల్లిలో 63 మంది, భువనగిరిలో 61 మంది, సికింద్రాబాద్, హైదరాబాద్‌లలో చెరో 57 మంది, నల్లగొండలో 56, మెదక్ 54, కరీంనగర్ 53, వరంగల్ 58, ఖమ్మం 45, మహబూబ్‌నగర్ 42, నిజామాబాద్ 42, జహీరాబాద్ 40, నాగర్ కర్నూల్ 34, మహబూబాబాద్ 30, ఆదిలాబాద్‌లో 23 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఇక సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉపఎన్నికకు 24 మంది అభ్యర్థులు 50 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. అందులో 21 మంది నామినేషన్లను అధికారులు ఆమోదించారు.

# మోడీ ఏలుబడిలో దేశం శక్తిమంతం

## కాంగ్రెస్ పాలనలో స్కాంల విధ్వంసం

## భద్రాచలం ప్రారంలో జెపి నడ్డా

**భద్రాద్రి కొత్తగూడెం,**

మోదీ పాలనలోనే భారత్ శక్తి వంతంగా ఉంటుందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. కాంగ్రెస్ పాలనలో స్కాంల విధ్వంసం తప్పదన్నారు. గిరిజనుల అభివృద్ధి వికాసం మోదీ పాలన లోనే జరుగుతుందన్నారు. కొత్తగూడెంలో ఎన్నికల ప్రచారంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రామునికి సాష్టాంగ నమస్కారం తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో అవినీతి పెచ్చుమీరిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలన అసమర్థ పాలన అని జేపీ నడ్డా విమర్శించారు. ఇండియా కూటమిపై జేపీ నడ్డా తీవ్ర విమర్శలు గుప్పించారు. పశ్చిమ బెంగాల్ సీఎం మమత బెనర్జీ.. లాలు ప్రసాద్ యాదవ్.. డీఎంకే పార్టీలు అవినీతిలో కూరుకుపోయాయన్నారు. కాంగ్రెస్ అంటేనే కుంభ కోణాల పార్టీ అని.. కుటుంబ పార్టీ అని విమర్శించారు. జన ప్రభంజనం చూస్తే ఖమ్మం గెలిచి తీరుతామన్నారు. అత్యంత కీలకమైన ఎన్నికల సమయం లో దేశ సమగ్రత కోరే ఒకే ఒక్క పార్టీ బీజేపీఅని అన్నారు. మోదీ సెక్యులర్ నేత అని.. ఆయన నాయకత్వంలో పని చేసే అవకాశం వినోద్ రావు, సీతారాం నాయక్‌లకు కల్పించాలని జేపీ నడ్డా అన్నారు. రామాలయ నిర్మాణం చేపట్టిన ఘనత, జమ్మూ కశ్మీర్ సమస్యకు పరిష్కారం చూపిన నేత మోదీయేనన్నారు. దేశంలో 2జి తరహా అవినీతికి అడ్డుకట్ట వేసి, గత 10 సంవత్సరాల్లో అభివృద్ధికి బాటలు వేసిన సమర్థ నాయకుడు మోదీ అని జేపీ నడ్డా కొనియాడారు.

# తెలంగాణలో మెజార్టీ సీట్లు బిజెపివే

## బిజెపి నేత తమిళ సై సౌందర్యరాజన్

**హైదరాబాద్,**

తెలంగాణలో బీజేపీ మెజారిటీ సీట్లు గెలుస్తుందని మాజీ గవర్నర్ తమిళి సై ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారం కోసం హైదరాబాద్ వచ్చిన తమిళి సై పార్టీ ఆఫీసులో బీజేపీ కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె.. వీలైనన్ని ఎక్కువ స్థానాల్లో ప్రచారం చేస్తానని చెప్పారు. అధిష్టానం ఎక్కడి నుంచి ప్రచారం చేయమంటే.. అక్కడి నుంచి చేస్తానని చెప్పారు. రిజర్వేషన్లు తీసే ప్రసక్తే లేదని.. దీనిపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. సోమవారం ఉదయం చెన్నై నుంచి హైదరాబాద్ కు వచ్చిన ఆమెకు బీజేపీ నేతలు రైల్వే స్టేషన్లో ఘన స్వాగతం పలికారు. ఆమెతో పాటు తమిళనాడుకు చెందిన పలువురు బీజేపీ నేతలు వచ్చారు. తెలంగాణలో 10 రోజుల పాటు బీజేపీ అభ్యర్థుల తరపున ప్రచారం చేయనున్నారు తమిళి సై. తెలంగాణ గవర్నర్ కు రాజీనామా చేసిన తమిళి సై తమిళనాడులోని చెన్నై (దక్షిణ) లోక్‌సభ నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థిగా తమిళిసై పోటీ చేశారు. దీనికి మొదటి దశలోనే పోలింగ్ జరిగింది. దీంతో తెలంగాణలో బీజేపీ తరపున ప్రచారం చేయడానికి వచ్చారు.

# మోడీని పోటీ చేయకుండా చేయాలి

## పటిషన్ కొట్టేసిన ఢిల్లీ కోర్టు

**న్యూఢిల్లీ,**

ప్రధాని నరేంద్ర మోడీని ఆరేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హునిగా ప్రకటించాలంటూ దాఖలైన వినతిని ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. ఉత్తర్ ప్రదేశ్ లోని పిలిభిత్ లో ఇటీవల ఇచ్చిన ప్రసంగంలో దేవుడు, మందిరం పేరిట ఆయన ఓట్లు కోరి, ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని పేర్కొంటూ ఆయనపై అనర్హత వేటేయాలని వినతిలో పేర్కొన్నారు. అర్జీదారుడి విషయాన్ని ఎన్నికల సంఘం చూడాల్సి ఉండగా ఆయన కోర్టును ఆశ్రయించడం పూర్తిగా దురుద్దేశంతో కూడిందని కోర్టు అభిప్రాయపడింది.

# అట్టడుగు వర్గాల కోసమే నా తపన







## పేదల అభివృద్ధి నా లక్ష్యం

## నల్గొండ అంటేనే కాంగ్రెస్ అడ్డ

## కుందూరు రఘువీర్

**అక్షిత న్యూస్ మాడుగుల పల్లి :**

నల్గొండ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాడుగులపల్లి మండల కేంద్రంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ ఆధ్వర్యంలో రోడు షో నిర్వహించారు నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్గొండ జిల్లా అంటేనే కాంగ్రెస్ పార్టీ కిల్లా అనే పేరుని మరోసారి మీరు ఇచ్చే అత్యధిక మెజారిటీతో రుజువు చేయాల్సిన బాధ్యత ప్రతిఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మీద ఉందని అన్నారు. ఇంతటి ఎండలో కూడా వేలాదిగ కదలి వచ్చి మాకు ఘనస్వాగతం పలికినందుకు ప్రతిఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఐదు నెలల లోనే చిన్న హామీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు ప్రభుత్వ పథకాలు అమలు అవుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు . రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు 15 వ తేదీ లోపు అమలవుతుందన్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని అన్నారు . పదేళ్ల అధికారంలో ఉండి ఏం చేయలేని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రగల్భాలు పలుకుతున్నారని మండిపడ్డారు. మతోన్మాద బిజెపి కి ఓటు వేసిన ఫలితం లేదని అన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో వచ్చిన మెజారిటీ కంటే ఎక్కువ మెజారిటీ వచ్చేలా, అత్యధిక ఓటింగ్ పోల్ అయ్యేలా అందరూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కలసి కట్టుగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రెటరీ కొండేటి మల్లయ్య, డిసిసిబి జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి పుల్లెంల సైదులు, మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు మంత్రాల కవిత, వెంకట్ రెడ్డి, బట్టు మాధవరెడ్డి, గని పెల్లి మోహన్, మునుగోటి యాదగిరి, మంగ యాదయ్య, చేపూరి సత్యనారాయణ, ముత్తయ్య, వెంకన్న, నరేష్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ పాలన దేశానికి చాలా అవసరం

- కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపి ఎంపీ అభ్యర్థి నీ గెలిపించాలి
- బూర నర్సయ్య గౌడ్ నీతి నిజాయితీపరుడు
- బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మచ్చ వివాకర్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో**



దేశానికి నరేంద్ర మోడీ పరిపాలన ప్రస్తుత పరిస్థితిలో చాలా అవసరమని బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మచ్చ వివాకర్ రెడ్డి అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భువనగిరి పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి అయిన బూర నర్సయ్య గౌడ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు. బూర నర్సయ్య గౌడ్ నీతి నిజాయితీపరుడని,అవినీతి మచ్చలేని నాయకుడని కొనియాడారు. ప్రపంచంలో దేశాన్ని అగ్రభాగాన నిలిపిన అలుపెరుగని నాయకుడు నరేంద్ర మోడీ అని, ఆయన పరిపాలన దేశానికి చాలా అవసరమని అన్నారు.హిందువుల చిరకాల కోరిక అయిన రామ మందిరం నిర్మాణం నరేంద్ర మోడీ తోనే సాధ్యమైందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కరోనా సమయంలో ప్రతి ఒక్కరికి ధైర్యం చెప్పడమే కాకుండా వ్యాక్సిన్ తయారు చేసి ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ వేసుకునే విధంగా మోడీ చూశాడని అన్నారు. ప్రపంచంలో భారతదేశం ఆర్థికంగా ఐదవ స్థానంలో ఉందని,త్వరలో మోడీ ఆధ్వర్యంలో మూడవ స్థానానికి చేరుకుంటుందని అన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లా సేవాదళ్ జనరల్ సెక్రెటరీ కొప్పుల బాలరాజు ఎన్నిక





**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూర్ గ్రామానికి చెందిన కొప్పుల బాలరాజు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదల్ జనరల్ సెక్రెటరీగ నియమితులయ్యారు ఈ మేరకు ఆల్ ఇండియా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు లాల్ జి దేశాయ్ మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ నియమాక ఉత్తర్వులు జారీ చేశారు నేను కాంగ్రెస్ పార్టీలో సమర్థవంతంగా పార్టీని మరింత పటిష్టపరిచి పూర్వ వైభవంగా తెచ్చేందుకు తన కృషి చేస్తానని అన్నాను రానున్న పార్లమెంటు ఎన్నికలలో బోనగిరి నియోజకవర్గం లో ఎంపీ సీటు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని అధిక మెజార్టీతో గెలిపిస్తామని బోనగిరి నియోజకవర్గం లో కాంగ్రెస్ జెండా ఎగిరేస్తామని వ్యక్తం చేశారు నాకు పదవి ఇచ్చిన ఏఐసిసి ప్రెసిడెంట్ మల్లికార్జున కార్గే కేసి వేణుగోపాల్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నుంచి దీపా దాస్ మున్సి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ భీమశంకర్ సంగ్రామా తౌడే పిట్టల బాలరాజ్ కృతజ్ఞతలు తెలిపారు.

# - వాహనాల తనిఖీల్లో నార్కోటిక్ డాగ్ రోలెక్స్..

## - నార్కోటిక్ డ్రగ్స్ ను గుర్తించడంలో డాగ్ రోలెక్స్ శిక్షణ పొందినది.



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా అక్రమ డబ్బు, మద్యం, విలువైన వస్తువులు, డ్రగ్స్ లాంటి అక్రమ రవాణాను నిరోధించడం లో భాగంగా జిల్లా పోలీసు అంతరాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దుల వెంట ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి రౌండ్ ది క్లాక్ పటిష్టంగా వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి 65 హైదరాబాద్ - విజయవాడ హైవే పై టేకుమట్ల వద్ద ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా సరిహద్దు ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ నిర్వహిస్తున్నారు. డ్రగ్స్ నివారణలో భాగంగా సోమవారం జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు జిల్లా పోలీసు నార్కోటిక్ డాగ్ రోలెక్స్ తో వాహనాల తనిఖీ లు నిర్వహించడం జరిగినది. ఈ రోలెక్స్ డాగ్ నార్కోటిక్ డ్రగ్స్ ను గుర్తించడంలో నైపుణ్యం కలిగినది. గతంలో అల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ నందు ప్రతిభ చూపి నార్కోటిక్ విభాగంలో డాగ్ రోలెక్స్ బహుమతి గెలుపొందింది.

# ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఇంటిని సందర్శించిన మధుయాష్కి గౌడ్



**ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి( నాగోల్ న్యూస్)**

టి పి సి సి క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్, నాగోల్ లోని టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఇంటిని సందర్శించారు. ఈ సందర్భంగా వారింట్లో ఉన్న పుంగనూరు (చిత్తూరు జిల్లాలో ప్రత్యేక గుర్తింపు ) గోవులకు చూసి ముచ్చట పడ్డారు. తన చేతితో వాటికి దాణ తినిపించారు.

# కార్మిక వర్గాన్ని మతపరంగా విభజించే బిజెపి ప్రభుత్వ విద్వేష విధానాల్ని ఓడించండి.... 138వ మేడేను జయప్రదం చేయండి.

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

మోడీ ప్రభుత్వం పదేళ్ల కాలంలో దేశ ప్రజల సహజ సంపదలను,వనరులను కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేస్తూ పెద్ద ఎత్తున అదాని,అంబానీలు ప్రయోజనం పొందే విధంగా చర్యలు చేపట్టారని,సామాన్యులకు మోడీ ఒరగబెట్టింది ఏమి లేదని ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కామల్ల నవీన్, గంటా నాగయ్య లు తెలియజేశారు.సోమవారంసూర్యాపేట చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రం నందు 138వ మే డే పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కామల్ల నవీన్,గంట నాగయ్య లు పాల్గొని మాట్లాడుతూ 1886 లో అమెరికాలోని చికాగో కేంద్రంగా కార్మికవర్గం 8 గంటల పనిదినాన్ని కోరుతూ, పారిశ్రామిక యాజమాన్యాలకు వ్యతిరేకంగా సమ్మెకు చేశారు. అరెస్టులు, అక్రమ కేసులు, నిర్బంధం, చివరికి కాల్పులు జరిపింది. ఈ కాల్పులలో అనేకమంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ప్రభుత్వం ఉరిశిక్షలు వేసింది వారి త్యాగాల వల్ల కార్మికులు ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్నారు. నాటి నుండి ప్రపంచ కార్మిక వర్గం మే ఒకటవ తేదీన పారిశ్రామిక వర్గ పోరాట దినంగా పాటిస్తున్నారు. నేడు బిజెపి జాతీయవాదం పేరుతో దేశంలోని 45 కోట్ల మంది సంఘటిత, అసంఘటిత కార్మికుల జీవితాలను ప్రభుత్వం సంక్షోభం లో నెట్టింది. అధికారంలోకి వచ్చిన గత పది ఏళ్లలో రక్షణ రంగం, రవాణా రంగం, విద్యుత్తు, విమానయానం, బొగ్గు రంగం, న్యూక్లియర్, ఎరోస్పేస్, రైల్వే, ఇన్సూరెన్స్, బిఎస్ఎన్ఎల్, గ్యాస్, ఆయిల్, వంటి ప్రభుత్వ రంగ సంస్థలను వాటి అపార



సంపదను ప్రైవేటీకరిస్తున్నది. దేశంలోని వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో 24 శాతం నుండి 100 శాతం వరకు కార్పొరేట్లకు అప్పగించింది. కార్మికుల జీవన ప్రమాణాన్ని పెంచాల్సిన ప్రభుత్వం పర్మినెంట్ ఉద్యోగాలు లేకుండా చేస్తున్నది. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మార్చి గందరగోళపరిచింది. కనుక ప్రస్తుతం కార్మికులు చికాగో అమరవీరులకు నివాళులు అర్పిస్తూ మరోపక్క కార్మిక చట్టాలను, హక్కులను కాపాడుకోవడం కొరకు పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అని అన్నారు.మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా మోడీ వ్యాఖ్యానాలు చేస్తున్నారు.2024 లో మళ్ళీ మూడో దఫా ఎన్నికలలో గెలవడానికి కుట్రలు, కుయుక్తులకు పాల్పడుతున్నారు.దీనిని ప్రజలు తిప్పికొట్టాలని,వారిని ఓడించాలని పిలుపునిచ్చారు. ఈయొక్క కార్యక్రమంలో. ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కామల్ల శ్రీను, జిల్లా సహాయ కార్యదర్శి వి.నరసింహ రావు,జిల్లా కమిటీ సభ్యులు సామ నర్సిరెడ్డి,వీరయ్య,ఎర్ర ఉమేష్,నగేష్,బొల్లె వెంకన్న, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈటెల ను గెలిపించండి..అరుంధతి ఫౌండేషన్ చైర్మన్ తిరుమలేష్



**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి**

మల్కాజ్ గిరి నియోజక వర్గ బిజేపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని , తెలంగాణ మాదిగ దండోరా రాష్ట్ర అధ్యక్షులు అరుంధతి ఫౌండేషన్ చైర్మన్ సామాజిక తత్వవేత్త అమరారపు తిరుమలేష్ ఓటర్లను కోరారు. ఉదయం హయత్ నగర్ లోని కొలను శివారెడ్డి కాలనీ లో ఈటెల సతీమణి ఈటెల జమున తో కలిసి విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపినే దేశానికి శ్రీ రామ రక్ష ఎలాగో దేశానికి మోడీ నే రక్షణ కవచంగా నిలిచారని అన్నారు. పేద బడుగు బలహీనవర్గాలకు చెందిన వ్యక్తి అయినటువంటి ఈటెల రాజేందర్ ను చట్ట సభలోకి పంపినట్లు అయితే మన ప్రాంతం అభివృద్ధి దిశగా పయనిస్తోంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర నాయకురాలు శ్రీమతి పాదూరి కరుణ, మాన్సూరాబాద్ కార్పొరేటర్ నరసింహారెడ్డి, మన్సూరా బాద్ మహిళా మోర్చ అధ్యక్షురాలు పోరెడ్డీ కవితారెడ్డి , పారంద సాయి,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి, సుభిక్షంగా ఉండాలంటే. నరేంద్ర మోడీ మళ్ళీ ప్రధాని కావాలి

**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జిహెచ ఎంసి డిప్యూటీ ఫోర్ లీడర్ కార్పొరేటర్, కొప్పుల నర్సింహ్మా రెడ్డి. నేతృత్వంలో మన్సూరాబాద్ డివిజన్, చంద్రపురి కాలనీ సీనియర్ సిటిజన్ బిల్డింగ్ ఆవరణలో వివిధ కాలనీల సంక్షేమ సంఘం నాయకులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిజెపి మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్న విషయాలను, రాష్ట్రంలో మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న తీరును వివరించి మీ అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుకు వేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పాలకమండలి ఎటువంటి మచ్చ లేకుండా పరిపాలిస్తుందని, దేశంలో ఎన్నో సంస్కరణలకు పెద్దపీట వేయడం జరిగిందని, ఎన్నో ఏళ్ల తరబడి మగ్గుతున్న 370 ఆర్టికల్, అయోధ్య రామమందిర నిర్మాణం, అన్ని వర్గాల ప్రజలకు సరైన పాలన, ప్రపంచ దేశాలు సైతం గౌరవింపబడే మార్పు దేశ ప్రధాని నరేంద్ర మోడీ తెచ్చారని అన్నారు. కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, కొత్త రవీందర్ గౌడ్ , వివిధ కాలనీల సంక్షేమ నాయకులు పాల్గొన్నారు.



# ఇంటింటికి భాజపా ప్రచారం...జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

**వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోఎన్జీవోస్ సెక్టార్ 1ఎన్జీవోస్ కాలనీ సెక్టార్ 2సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ బాలాజీ నగర్ లో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి ఇంటింటికి తిరిగి బిజెపి పార్టీ పార్లమెంట్ ఎం.పీ అభ్యర్థి ఈటల రాజేంద్ర కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.





# ఖమ్మం ఎంపి బరిలో 35 మంది అభ్యర్థులు పోటీ

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ గడువు సోమవారం మ. 3.00 గంటల వరకు 6 గురు స్వతంత్ర అభ్యర్థులు సోమగాని నరేందర్ .మారం వెంకట రెడ్డి.తండు ఉపేందర్. పోట్ల నాగేశ్వరరావు. లింగం కృష్ణ.ఓడిత్యా వినోద లు తమ నామినేషన్ లు ఉపసంహరించుకున్నారు.ఈ నెల 18 నుండి 25 వరకు నామినేషన్లు స్వీకరించగా 45 మంది అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేశారు. ఈ నెల 26 న చేపట్టిన స్క్రూటిని లో 4 గురి నామినేషన్లు తిరస్కరణకు గురికాగా 41 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదించారు. కాగా సోమవారం నామినేషన్ల ఉపసంహరణ తుది రోజున 6 గురు స్వతంత్ర అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. ఖమ్మం పార్లమెంట్ బరిలో 35 మంది ఉండగా ఇందులో 4గురు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులు బిఎస్పీ బిజెపి బీఆర్ యస్ కాంగ్రెస్ పార్టీల నుండి వున్నారు.



www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# ప్రజాస్వామ్యం అపహాస్యం!




గుజరాత్ రాష్ట్రం సూరత్ లోక్‌సభా స్థానంలో బిజెపి అభ్యర్థి ఏకగ్రీవ ఎన్నిక అనేకమందికి ఎన్నో సందేహాలతోపాటు భారత ప్రజాస్వామ్యంపై పలువురికి విశ్వాసం సన్నగిల్లే స్థితికి కారణమవుతుంది. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యంగా పేరొందిన దేశానికి ఇది ఒక మచ్చగా మిగిలిపోతుంది. కాంగ్రెస్ అభ్యర్థిని ప్రతిపాదించినవారి సంతకాలు ఫోర్జరీ చెయ్యబడ్డాయని, అందువల్ల ఆయన నామినేషన్ తిరస్కరిస్తున్నట్టు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. డమ్మీ అభ్యర్థిని కూడా అలాంటి కారణాలతోనే తిరస్కరించారు. దాంతో కాంగ్రెస్ తరపున పోటీ లేకుండా పోయింది. ఇక మిగిలిన అర డజను మంది ఇండిపెండెంట్లు కూడా క్యూ కట్టి ఉపసంహరించుకోవడంతో బిజెపి అభ్యర్థి పోటీ లేకుండా గెలుపొందినట్టు అధికారులు ప్రకటించారు. కాంగ్రెస్ అభ్యర్థి, డమ్మీ అభ్యర్థి ఫోన్లు స్విచాఫ్ చేసి ఆచూకీ కూడా లేకుండా పోవడం.. ఇదంతా వింటేనే ఎంత ప్రహసనంగా అనిపిస్తుందో కదా! ఈ తతంగం ఏదో దానంతటదే జరిగిపోయింది అనుకునేంత అమాయకులెవరూ లేరు. ఇదో పెద్ద కుట్ర అనే అభిప్రాయం ఎల్లెడలా వుంది. ఒకప్పుడు లోక్‌సభ, శాసనసభల సాధారణ ఎన్నికల్లో ఏకగ్రీవాలుండేవి కానీ ఇటీవలి దశాబ్దాల్లో అది లేదు.

మన రాష్ట్రంలోనూ వివిధ సందర్భాల్లో సర్పంచ్, ఎంపిటిసి స్థానాలు పెద్ద సంఖ్యలోనే ఏకగ్రీవం అవుతుంటాయి కానీ అలా అయ్యే జెడ్‌పిటిసిలు అత్యల్పమే! అలాంటిది అంతకు 20-30 రెట్లు పెద్దదిగా ఉండే లోక్‌సభ స్థానంలో ఏకగ్రీవం ఎలా సాధ్యమైందో! కనుక ఇప్పుడు సూరత్‌లో జరిగింది ప్రజాస్వామ్యం ఖూనీ! ఎన్నికలే జరగకుండా అభ్యర్థి గెలిచినట్టు ప్రకటించడం వల్ల తమ ప్రజాస్వామిక హక్కును కోల్పోయిన ఆ నియోజకవర్గ ఓటర్లకు 'ఏకగ్రీవం' వెనకనున్న వాస్తవాలు తెలియాలి. తెలుసుకోవడం వారి హక్కు. ఆ స్థానాన్ని పోటీ లేదన్నపేరిట కొల్లగొట్టుకున్న అధికార బిజెపిదే ఆ బాధ్యత. ప్రపంచం నివ్వెరపోయేలా మతమారణ హోమం సాగిన గుజరాత్‌లో ఇలాంటివి చిన్నవేనని కొందరు అనుకోవచ్చు కానీ ప్రజాస్వామిక దేశంలో ఇది చాలా తీవ్రమైన విషయం!

గడచిన పదేళ్లలో ఆయా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలవారు మెజార్టీ స్థానాల్లో గెలుపొందినా ప్రలోభాలు, ఒతిళ్లతో వారిని ఫిరాయింపజేసి కమలం పార్టీ ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకోవడం తెలిసిందే! గవర్నర్లను వాడుకోవడం, ఇడి, ఐటి, సిబిఐలను ఉసిగొల్పడం మోడీ షా ద్వయానికి మరో తరహా ఆయుధాలు. కర్ణాటక, గోవా, మహారాష్ట్ర.. ఇలా ఎన్నో రాష్ట్రాల్లో ఇదే తంతు. ఇటీవల చండీగఢ్ కార్పొరేషన్ మేయర్ ఎన్నికలో కమలనాథుల మోసం సాక్షాత్తూ భారత సర్వోన్నత న్యాయస్థానం ధర్మాసనం ఎదుటే బట్టబయలయ్యింది. దాంతో మేయర్ ఎన్నికను రద్దు చేసి తిరిగి జరపాలని ఆదేశించింది. మరి సూరత్‌లో పరివార్ శక్తులు ఏ ఎత్తుగడలు వేశారు, ఎవరిని ఎలా మేనేజ్ చేశారో అందుకు ఎవరిని ఎలా ఉపయోగించారో! కాంగ్రెస్ అభ్యర్థి, డమ్మీ అభ్యర్థి నామినేషన్లను ఏ విధంగా డిస్క్వాలిఫై చేశారో, అందులో ఉన్నతాధికారుల పాత్ర ఏమిటీ అన్నది వెలికి రావలసివుంది. అసలు ఒక్కరు కూడా మిగలకుండా అందరు ఇండిపెండెంట్లూ ఎందుకు ఉపసంహరించుకున్నారో ఆ చిదంబర రహస్యమూ తెలియాలి. మొత్తమ్మీద సూరత్ లోక్‌సభ నియోజకవర్గ ప్రజలు తమ ప్రతినిధిని ఎన్నుకునే అవకాశం కోల్పోవడం బాధాకరం.

నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చినప్పటినుండీ రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేయడం, వాటిని పరివార్ శక్తులతో నింపేయడం జరుగుతోంది. రాజ్యాంగ మౌలికాంశాలైన ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, సామాజిక న్యాయం, సార్వభౌమత్వం, ఫెడరలిజాన్ని ధ్వంసం చేయడానికి బిజెపి- ఆర్‌ఎస్‌ఎస్ నిరంతరాయంగా ప్రయత్నిస్తోంది. ఒకే దేశం- ఒకే ఎన్నిక, అధ్యక్ష తరహా పాలనను తీసుకురావాలనీ చూస్తున్నారు. ఎన్నికలను ఓ ప్రహసనంగా మార్చడమూ అందులో భాగమే! ఈ కుట్రలను ప్రతిఘటించడం ప్రజల ముందున్న ప్రధాన కర్తవ్యం. నేడున్న కార్పొరేట్ మతతత్వ కూటమి పాలనను అంతమొందించి, లౌకిక ప్రత్యామ్నాయ ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించడమే మార్గం.

## ఆహార భద్రతకు ఎఫ్‌ఎస్‌ఎస్‌ఐతో ఒప్పందం

### ఫుడ్ సేఫ్టీ కమిషనరు వెంకటేశ్వర్




:రాష్ట్రంలో ఆహార భద్రతను పెంచే లక్ష్యంతో ఢిల్లీలోని భారత ఆహార భద్రత, నియంత్రణ శాఖ (ఎఫ్ఎస్ఎస్ఎఐ)తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుందని ఫుడ్ సేఫ్టీ కమిషనరు సలిజామల వెంకటేశ్వర్ వెల్లడించారు. ఇప్పటికే దీనికి సంబంధించి రూ.80 కోట్లు సమకూరాయని, ఈ నిధులతో రాష్ట్రంలో ఫుడ్ ల్యాబ్‌లు, మొబైల్ ఫుడ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలోని ఫుడ్ ల్యాబ్‌లు, వాటర్ ల్యాబ్‌లు, ఎన్‌ఫోర్సుమెంట్ సిబ్బంది పనితీరు ఆదివారం సమీక్ష నిర్వహించిన ఆయన.. రాష్ట్ర వ్యాప్తంగా ఫుడ్, వాటర్‌కు సంబంధించి నమూనాలను పరీక్షించాలని సూచించారు. ఏదైనా ఆహార పదార్థాల్లో నిషేధిత ఫుడ్ కలర్స్, సింథటిక్ ఫుడ్ కలర్స్ లేదా ఒకసారి ఉపయోగించిన వంట నూనెలనే మళ్లీ ఉపయోగిస్తున్నారని తెలిస్తే.. కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆహారభద్రత చట్టంను సమర్థవంతంగా అమలు చేసేందుకు ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు నిర్వహిస్తామన్నారు. వంటనూనెల పునర్ వినియోగంపై రాష్ట్ర వ్యాప్తంగా 300కు పైగా కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఈ ఏడాది డిసెంబరు నాటికి విశాఖ, తిరుపతి, గుంటూరులో మూడు ఫుడ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేసి, కార్యకలాపాలు మొదలుపెడతామని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటికే నాలుగు మొబైల్ ఫుడ్ ల్యాబ్‌లు పని చేస్తున్నాయని, త్వరలో మరో పది మొబైల్ ఫుడ్ సేఫ్టీ ల్యాబ్‌లు వినియోగంలోకి వస్తాయని వివరించారు.

## యెస్ బ్యాంక్ లాభాల్లో 123% వృద్ధి

న్యూఢిల్లీ : గడిచిన ఆర్థిక సంవత్సరం 202324 మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో యెస్ బ్యాంక్ 123 శాతం వృద్ధితో రూ.452 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ4లో రూ.202 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో వడ్డీ ఆదాయం రూ.6,216 కోట్లుగా ఉండగా.. గడిచిన క్యూ4లో 20 శాతం పెరుగుదలతో 7,447 కోట్లకు చేరింది. 202324లో మొత్తంగా రూ.1,251 కోట్ల నికర లాభాలు సాధించినట్లు తెలిపింది. స్థూల నిరర్థక ఆస్తులు 2.2 శాతం నుంచి 1.7 శాతానికి తగ్గాయి. నికర నిరర్థక ఆస్తులు 0.9 శాతం నుంచి 0.6 శాతానికి దిగివచ్చాయి.

YES BANK

# ఐటి కొలువులకు కత్తెర

### ఏడాదిలో 69వేల మందికి ఉద్వాసన
### టాప్4 కంపెనీలో భారీగా కుదింపులు
### కొత్త నియామకాలకు విముఖత..!

న్యూఢిల్లీ :

ఒకప్పుడు భారీగా డిమాండ్ ఉన్న ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి) ఉద్యోగాలు ఇప్పుడు గాల్లో దీపంలా మారాయి. ఉన్న కొలువులపై వేటు పడుతుండగా.. మరోవైపు కొత్త నియామకాలపై నీలినీడలు కమ్ముకున్నాయి. గడిచిన ఒక్క ఏడాదిలోనే భారత్‌కు చెందిన అగ్రశ్రేణి నాలుగు ఐటి కంపెనీల్లో దాదాపు 70వేల ఉద్యోగాలు క్షీణించడమే ఇందుకు నిదర్శనం. దిగ్గజ టిసిఎస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా కంపెనీలు క్రితం ఆర్థిక సంవత్సరం 2023-24నకు సంబంధించిన ఆర్థిక ఫలితాలను వెల్లడించాయి. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఖ్యను వెల్లడించగా.. గడిచిన ఏడాదిలో నికరంగా 69,000 సిబ్బంది తగ్గినట్టు వాటి గణంకాల్లో వెల్లడయ్యింది.



కాగా ఒక్క హెచ్‌సిఎల్‌లో మాత్రమే నికరంగా ఉద్యోగుల సంఖ్య 1,537 మేర పెరిగింది. దేశంలోనే అతిపెద్ద ఐటి కంపెనీ టిసిఎస్‌లో ఒక్క ఏడాదిలోనే 13,249 మంది ఉద్యోగులు తగ్గి.. 2024 మార్చి ముగింపు నాటికి 6,01,546కు కుదించబడ్డారు. రెండో అతిపెద్ద ఐటి కంపెనీ ఇన్ఫోసిస్‌లో ఉద్యోగుల సంఖ్య 3,43,234 నుంచి 3,17,240కి క్షీణించింది. ఈ కంపెనీలో ఏడాదిలోనే 25,994 మంది కోత పడ్డారు. మరో దిగ్గజ ఐటి కంపెనీ విప్రోలో 2023 మార్చి ముగింపు నాటికి 2,58,570 మంది సిబ్బంది ఉండగా.. ఈ ఏడాది మార్చి ముగింపు నాటికి 2,34,054కు కుదించబడ్డారు. దీంతో ఒక్క ఏడాదిలోనే 24,516 మంది ఉద్యోగులు తగ్గారు. టెక్ మహీంద్రాలోనూ నికరంగా 6,945 ఉద్యోగులు కుదించబడ్డారు. దేశీయ, అంతర్జాతీయంగా నెలకొన్న మందగమనం సంకేతాలు ఐటి కంపెనీలను బెంబేలెత్తిస్తున్నాయి. కాగా.. కంపెనీల రెవెన్యూ, లాభాలు భారీగా పెరిగినప్పటికీ పొదుపు చర్యల్లో భాగంగా సిబ్బందికి ఎసరు పెట్టడం గమనార్హం. ఇకపై మరింత తక్కువ వేతనాలకు ఫ్రెషర్లను తీసుకోవాలని టెక్ కంపెనీలు భావిస్తున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో టిసిఎస్ సుమారు 40 వేల మందిని, హెచ్‌సిఎల్ 10 వేల మంది, టెక్ మహీంద్రా 6 వేల మంది ఫ్రెషర్లను నియమించుకోనున్నట్లు ప్రకటించడం అభ్యర్థులకు కొంత ఊరట కలిగించే అంశం. అయితే ఇప్పటికిప్పుడే నియామకాలు ఉండకపోవచ్చని పరిశ్రమ నిపుణులు భావిస్తున్నారు. దేశీయంగా ఆర్థిక వ్యవస్థలో పెద్దగా డిమాండ్ లేకపోవడానికి తోడు అంతర్జాతీయ మార్కెట్‌లో ఐటి సర్వీసులకు గిరాకీ తగ్గింది. మరోవైపు అన్ని కంపెనీలు పొదుపు చర్యలకు దిగినట్లే ఐటి సంస్థలు అదే బాటలో నడుస్తున్నాయని ఆ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ ఎన్ఐఐలో వృద్ధి

న్యూఢిల్లీ : మార్చి 2024తో ముగిసిన త్రైమాసికంలో ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ నికర లాభాలు 10 శాతం తగ్గి రూ.724 కోట్లుగా నమోదయ్యాయి. ఇంతక్రితం ఏడాది ఇదే సమయంలో రూ.803 కోట్ల లాభాలు సాధించింది. ఇదే సమయంలో రూ.3,597 కోట్లుగా ఉన్న బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) గడిచిన త్రైమాసికంలో 24 శాతం పెరిగి రూ.4,469 కోట్లకు చేరింది. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 2.51 శాతం నుంచి 1.88 శాతానికి.. నికర ఎన్‌పిఎలు 0.86 శాతం నుంచి 0.60 శాతానికి తగ్గాయి.




www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

## బిజినెస్..

# ప్రకృతి వనరుల దోపిడీ కోసమే గ్రీన్ క్రెడిట్ నిబంధనలు

### తక్షణమే ఉపసంహరించుకోవాలి
### కేంద్రానికి వందలాది సంస్థలు, ప్రముఖుల లేఖ

న్యూఢిల్లీ :

ప్రకృతి వనరుల దోపిడీకి సాధనంగా గ్రీన్ క్రెడిట్ నిబంధనలను, అందుకు అనుసరించే పద్ధతులను రూపొందించారని, వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని వందమందికి పైగా పర్యావరణ, మానవ హక్కుల సంస్థలు, న్యాయవాదులు, ప్రముఖులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర పర్యావరణ, అడవులు, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖకు లేఖ రాశారు. ఈ నిబంధనలకు సంబంధించి గతేడాది ఫిబ్రవరి 24న నోటిఫికేషన్ ఇవ్వగా, తాజా నోటిఫికేషన్ ఈ ఏడాది ఫిబ్రవరిలో మరోసారి జారీ అయింది. గ్రీన్ క్రెడిట్ ఆదాయాల ద్వారా అటవీ మళ్లింపు చర్యలకు అందించే రాయితీలు వాస్తవానికి పర్యావరణాన్ని, అటవీ ప్రాంతాలను పణంగా పెడుతున్నాయని, అటవీ ప్రాంతాల్లో నివసించే ప్రజల హక్కులను దెబ్బతీస్తున్నాయని ఆ లేఖ పేర్కొంది. వినూత్నమైన మార్కెట్ ఆధారిత యంత్రాంగంగా దీన్ని తెర మీదకు తీసుకువస్తున్నప్పటికీ, ఈ సహజ భూముల పరిరక్షణ, పునరుద్ధరణ, నిర్వహణల కోసం గ్రీన్ క్రెడిట్ నిబంధనలు మాత్రం అస్థిరమైన విధానాలతో మార్కెట్ శక్తులపై ఆధారపడతాయని ఆ లేఖ పేర్కొంది. వీటివల్ల వ్యాపార సంబంధిత కార్యకలాపాలు వేగవంతమవుతాయని, ఇవి పర్యావరణ హక్కులను తీవ్రంగా ఉల్లంఘించేవని తెలిపింది. బాధిత కమ్యూనిటీలతో, నిపుణులతో విస్తృతంగా చర్చలు జరపకుండా ఇటువంటి కార్యక్రమాలను ప్రవేశపెట్టరాదని కోరింది. పర్యావరణ పరిరక్షణకు హామీ కల్పిస్తూ చట్టబద్ధమైన యంత్రాంగాన్ని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాల్సిన సమయంలో గ్రీన్ క్రెడిట్ ప్రోగ్రామ్ (జిసిపి) అనేది ప్రకృతి వనరుల దోపిడీకి మరో సాధనంగా మాత్రమే పనికి వస్తుందని ఆ లేఖ హెచ్చరించింది. పీపుల్స్ యూనియన్ ఆఫ్ సివిల్ లిబర్టీస్, లెట్ ఇండియా బ్రీత్, సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ అకౌంటబిలిటీ, ధాత్రి ట్రస్ట్ తదితర 101 సంస్థలు, పలువురు రచయితలు, జర్నలిస్టులు, న్యాయవాదులు సహా 431మంది ప్రముఖులు ఈ లేఖపై సంతకాలు చేశారు.



# భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపును ఎవర్ ఆపలేరు

**– కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి**

**– చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలు నాయక్**

**సంస్థ నారాయణపురం, అక్షిత ప్రతినిధి :**



భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఎవరు ఆపలేరని చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పానుగొతూ బాలు నాయక్ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ సమస్యలపై చర్చిస్తూ ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశలో ముందుకు సాగుతున్న మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గం నుండి భారీ మెజార్టీని అందిస్తామన్నారు. మునుగోడు నియోజకవర్గా నుండి అత్యధిక మెజార్టీలు తీసుకొచ్చినట్లయితే 100 కోట్ల రూపాయలతో మునుగోడు నియోజకవర్గం సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారు. భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి లక్ష, మెజారిటీతో గెలవడం ఖాయమని, ఎన్ని రాజకీయ శక్తులు ఎదురొచ్చిన గెలుపే ప్రధానం దేంగా ప్రతి కార్యకర్త ఉత్సాహంతో ముందుకు సాగుతున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వివిధ కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నటువంటి బంటు, బోయ, బెస్త, చాకలి మంగలి, కమ్మరి, కుమ్మరి, గౌడ్స్, మాదిగలు అనేక కులవృత్తుల వారు ఈ చెరువులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని తాగునీరు, సాగునీరు కోసం శివన్న గూడెం ప్రాజెక్టు ద్వారా ఇబ్రహీంపట్నం చెరువు నింపడంతో రాచకొండలో ని భూపందన చెరువు రాచకొండ రాములవారి చెరువు, సరళ మైసమ్మ చెరువు, బుడగోడు కుంట చెరువు నింపడంతో పాటు నీలకొండ చెరువుకు పీడర్ ఛానల్ ఏర్పాటు చేసి నింపినట్లైతే నారాయణపూర్ మండల కేంద్రంలోని జానకమ్మ చెరువు, మేళ్లచెరువు ఫీడర్ ఛానల్ ఏర్పాటు చేసినట్లయితే రైతుల సమస్యలను పరిష్కరించడం కోసం ప్రయత్నాలకు కొనసాగుతున్నాయన్నారు. అదేవిధంగా గన్నేరుల చెరువు నింపినట్లయితే కొత్తచెరువులోకి పీడర్ ఛానల్ ఏర్పాటు చేయడం ద్వారా జానకమ్మ చెరువులోకి వస్తాయి అదేవిధంగా ఏర్పాటు చేసినట్లయితే అక్కడి రైతుల సమస్యలు పరిష్కరించవచ్చు అన్నారు. చౌటుప్పల్ మండలంలోని మల్కాపురం చెరువు నిండినట్లయితే ధర్మోజి గూడెం లక్కారం తదితర గ్రామాలు రైతులకు సేద్యానికి ఉపయోగపడతాయన్నారు. తంగేడి పల్లి చెరువు ద్వారా దామెర చింతలగూడెం గుడిమల్కాపురం అల్లం దేవి చెరువు కోతులాపురం అక్కడి భూముల సమస్యలు పరిష్కరించడం జరుగుతుంది అదేవిధంగా మూసి పరివాహక ప్రాంతాలైనటువంటి ఎస్ లింగోటం జై కేసారం నేలపట్ల తాలసింగారం లింగోజిగూడెం పంతంగి తదితర గ్రామాలను నీ అందించినట్లయితే అక్కడ రైతుల సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల పక్షపాతి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ఆరు గ్యారెంటీల పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ఐదు గ్యారంటీలను ప్రారంభించిన ఘనత సిఎం రేవంత్ రెడ్డికి దక్కిందని తెలిపారు. రానున్న 13వ తారీకున జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించినట్లయితే కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పార్లమెంట్ నుంచి అత్యధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసుకోవడంలో ముందంజలో ఉంటుందని తెలిపారు. రానున్న పది సంవత్సరాలలో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలోని అసెంబ్లీ నియోజకవర్గాలలో అభివృద్ధి పథంలోకి ముందుకెళ్లడం ఖాయమని తెలిపారు. రైతు సమస్య దృష్టిలో పెట్టుకొని ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులకు సంబంధించిన ఎరువులు, యూరియాలు అన్ని విధాల మందులు అందుబాటులోకి తీసుకువచ్చిపెట్టి ప్రయత్నం సాగుతుందన్నారు.

## పోలీసుల కవాతు



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి :**

వచ్చేనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక గ్రామాల్లో ఎలాంటి అలజడులు జరగకుండా ఓటరు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలనే కూడా ఉద్దేశంతో తిరుమలగిరి మండలంలోని తాటిపాముల, మామిడాల, జలాల్పురం, వెలిశాల గ్రామాలలో నాగారం సిఐ రఘువిర్ రెడ్డి తిరుమలగిరి ఎస్సై సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీసుల కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగారం సిఐ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ వచ్చేనెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికల సందర్భంగా గ్రామాలలో ఎలాంటి ఘర్షణలు, అలజడులు జరగకుండా ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ముందు జాగ్రత్త చర్యగా పారా మిలిటరీ బలగాలచే కవాతు నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. ఎన్నికల్లో ఎవరైనా సంఘవిద్రోక శక్తులు గాని గ్రామాల్లో అలజడులు సృష్టిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాల్లో నిరంతరం నిఘా ఏర్పాటు చేస్తూ చట్ట పరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎవరైనా గ్రామాల్లో సంచరించిన అలజడలకు పాల్పడే ఉద్దేశం ఉన్న ముందు జాగ్రతగా తమకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

## ఆర్కే ను పరామర్శించిన గోపగాని

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**




ఇటీవల గుండె సంబంధిత చికిత్స తీసుకున్న జర్నలిస్టు రాపర్తి కేశవ గౌడ్ ను సూర్యపేట జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని గాని వెంకటనారాయణ గౌడ్ సోమవారం మానస నగర్ లోని ఆయన నివాసంలో పరామర్శించారు. అనంతరం ఆరోగ్య విషయాలు, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో పూర్తి ఆరోగ్యవంతుడిగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. త్వరలో మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంత కండ్ల జగదీశ్ రెడ్డి విచ్చేసి పరామర్శించనున్నట్లు ఆయన తెలిపారు.

# సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రకారం త్రాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

**– ఎండ తీవ్రత పై అన్ని చర్యలు చేపట్టాలి**

**– త్రాగునీటి సరఫరా పై ప్రజాభిప్రాయలను తీసుకోవాలి**

**– జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు**



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

జిల్లాలో తాగునీటి ఎద్దడిపై సమ్మర్ యాక్షన్ ప్రకారం పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హల్ లో త్రాగునీటి ఎద్దడికి చేపట్టవలసిన నివారణ చర్యలపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్ బి.ఎస్. లతలతో కలసి ఆయన మాట్లాడుతూ మే మాసంలో అధిక ఎండ తీవ్రత దృష్ట్యా జిల్లాలో ఎక్కడ కూడా త్రాగునీటి ఎద్దడి కలగకుండా మున్సిపల్, మండల అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిదంగా తహాశీల్దార్లు, ఎంపీడీఓ, ఆర్.డబ్ల్యూ.ఎస్.ఏ. ఈ అలాగే పంచాయతీ సెక్రెటరీలు చేపట్టే వివిధ పనుల యొక్క నిధులు మంజూరుకై అధికారుల సంతకాలు ఉండాలని సూచించారు. హుజూర్ నగర్, మేల్లచెర్వు, మట్టంపల్లి మండలాల ప్రత్యేక అధికారులు త్రాగునీటి పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. సూర్యాపేట పట్టణంలోని 3,4,5 వార్డులలో త్రాగునీటి సమస్య కొంత ఉన్నందున మున్సిపల్ ట్యాంకర్స్ ద్వారా సరఫరా చేయాలని సూచించారు. త్రాగునీటి పై ప్రజల అభిప్రాయాలను తీసుకోవాలని సూచించారు. మండల స్పెషల్ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ లను పరిశీలించాలని. సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ నాగేశ్వర రావు, డిఆర్డీఓ మధుసూదన్ రాజు, ఆర్.డి.ఓ వేణు మాధవ్, డి.ఎఫ్.ఓ సతీష్ కుమార్, సి.పి.ఓ కిషన్, డి.ఎఫ్.ఓ రూపేందర్ సింగ్, డిఈఓ అశోక్, ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఏఓ సుదర్శన్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరాజు, ఇడిఎమ్ గఫ్వార్ తదితరులు పాల్గొన్నారు.

## క్యామ మల్లేష్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలి





**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి :**

వచ్చేనెల 13వ తేదీన జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి నుండి బి ఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న క్యామ మల్లేష్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల పార్టీ ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు కార్యకర్తలు సైనికుల వలె పనిచేసి శక్తివంతన లేకుండా కృషి చేయాలని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తన నివాసంలో జరిగిన తిరుమలగిరి మండలం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని చెప్పి నేటి వరకు అమలు చేయడంలో ముఖ్యమంత్రి విఫలమయ్యారని ఆయన అన్నారు. గ్రామాల్లో రైతులు ప్రజలు సాగు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సాగునీరు లేక రైతాంగం వేసిన పంటలు ఎండిపోయి గిట్టుబాటు ధర రాక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అని చెప్పారు. గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉందని, తమ ప్రభుత్వంలో 10 సంవత్సరాల పాటు ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉన్నారని అని చెప్పారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మోసాపూరిత వాగ్దానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్, జడ్పిటిసి దుపటి అంజలి రవీందర్, మండల కార్యదర్శి తెడ్డు భాస్కర్, మాజీ గ్రంథాలయ చైర్మన్ మోడేపు సురేందర్, ఎండి షకిల్ యాకూబ్ నాయక్, కొమ్ము బిక్షంతో పాటు వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్మయ్య ,జిమ్మిలాల్ దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి :**

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిరుమలగిరి మున్సిపల్ కేంద్రానికి చెందిన పలువురి వివాహ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన తుంగతుర్తి శాసనసభ్యులు సభ్యులు మందుల సామేల్. తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండెపూరి గ్రామానికి చెందిన ఎంపిటిసి ధరావత్ జుమ్మిలాల్, పద్మ పెళ్లిరోజు వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించారు. అలాగే సీనియర్ జర్నలిస్ట్ కాంగ్రెస్ పార్టీ మీడియా ఇంచార్జ్ కందుకూరి లక్ష్మయ్య మంగ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన



వేడుకల్లో పాల్గొని వారిని ఆశీర్వదించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ వారు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల కలకాలం నవ దంపతులుగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి రాజయ్య, సీనియర్ నాయకులు సుంకరి జనార్ధన్, కిష్టా నాయక్, రాములు నాయక్, రాము గౌడ్, రవి నాయక్, కుమ్మం సతీష్, పానుగంటి గణేష్ వెంకన్న, గణేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ పకడ్బందీగా చేపట్టాలి

**– సెక్టార్ అధికారుల పాత్ర కీలకం**

**– నిర్దేశించిన ప్రాంతంలో వెబ్ కెమెరాలు అమర్చాలి**

**– జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్**



**సూర్యాపేట,**

లోక్ సభా ఎన్నికల నేపథ్యంలో సూర్యాపేట జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కెమెరాలు అమర్చాలి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ కన్ఫిరెన్సు హాల్ లో నోడల్ అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో యస్.పి. రాహుల్ హెగ్డే, ఆదనవు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్. లత లతో కలసి సమావేశం నిర్వచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థుల నామినేషన్ల ఉప సంహరణ అనంతరం పోటీలో నిలబడే అభ్యర్థులు ఖరారు కానుండడంతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను మరింత పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. సువిద పర్మిషన్లు వెంటనే ఇవ్వాలని అలాగే అభ్యర్థులు కొన్ని వాహనాల పర్మిషన్లతో మరికొన్ని వాహనాలు ప్రచారం చేస్తే అట్టి వాహనాలు గుర్తించి కేసులు నమోదు చేయాలని తెలిపారు. దినపత్రికలు, సోషల్ మీడియాలలో వచ్చే వార్తలు, ప్రకటనలు గుర్తించి తగు చర్యలు చేపట్టాలని అన్నారు. నియోజక వర్గాల అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎన్నికల సిబ్బందితో తరుచుగా మౌలిక వసతుల కల్పనపై సమావేశాలు నిర్వహించుకోవాలని సూచించారు. అదేవిదంగా విలేజ్ పోలీస్ వాలంటారీలు పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లకు సహాయ సహకారాలు అందించాలని, వేసవి దృష్ట్యా అన్ని కేంద్రాల్లో చల్లటి త్రాగునీరు, ఓఆర్ఎస్ అలాగే మెడికల్ శిబిరాలు ఉండాలని సూచించారు. వెబ్ క్యాస్టింగ్ నిర్దేశించిన ప్రాంతాలలో ఉండాలని అలాగే క్రిటికల్ పోలింగ్ లొకేషన్స్ లలో ఉండాలని తెలిపారు. నల్గొండ, భువనగిరి లలో రెండేసి ఈవిఎంఎస్ వినియోగంలో ఉన్నందున బి యు లను మల్టిపుల్ ర్యాండమైజేషన్ చేపట్టాలని సూచించారు. క్రిటికల్ ప్రాంతాలలో పోలీసు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎం.ఎల్.సి. ఎన్నికల నోటిఫికేషన్ మే 2న విడుదలతో నామినేషన్ల స్వీకరణ 9న, 27న పోలింగ్, జూన్ 5న కౌంటింగ్ ఉంటుందని తెలిపారు. ఆనంతరం యస్.పి. రాహుల్ హెగ్డే మాట్లాడుతూ పోలీస్, సెక్టార్ అధికారులు కేంద్రాలను ముందుగా పరిశీలన చేయాలని సూచించారు. ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి బృందాలు అభ్యర్థుల సమావేశాలు అలాగే ర్యాలీలు వీడియో తీయాలని వాహనాల అనుమతులు పరిశీలించాలని సూచించారు. ఇప్పటికే క్రిటికల్ ప్రాంతాలు, కేంద్రాల్లో గట్టి నిఘా ఉంచామని సెక్టార్ అధికారులు, పోలీస్ సెక్టార్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

## బిజెపిపై తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టండి : కడియం

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి :**

దేశంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయితే రిజర్వేషన్లు రద్దు చేస్తారని, ప్రతిపక్షాలు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నాయని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య అన్నారు .సోమవారం నాడు తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో మారిపురంలోని 5 ,6వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ రక్షణ కోసం భారతీయ జనతా పార్టీ కృత నిశ్చయంతో ఉన్నదని దేశంలో పేదరిక నిర్మూలన కోసం అభిరామ కృషి చేస్తున్నదని, తిరిగి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కావాలని ఆయన చెప్పారు .నిరుపేదల ఆర్థిక స్వావలంబన కోసము అవిరామ కృషి చేస్తుందని చెప్పారు .బూర నర్సయ్య గౌడ్ గెలవడం మూలంగా భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వై దీన్ దయాల్, రెండవ వార్డ్ కౌన్సిలర్ చిరబోయిన హనుమంతు, మేకల శ్రీనివాస్ రెడ్డి, మూల వెంకన్న, సోమయ్య,చింతకాయల వీరస్వామి, సోమయ్య వంగరి, మద్దూరి రామదాసు పాల్గొన్నారు.



## ప్రజలను ఇబ్బందులు పెడితే చట్టపరమైన చర్యలు

**– సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**



**సూర్యాపేట అక్షిత ప్రతినిధి :**

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రాహూల్ హెగ్డే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 8 పిర్యాదు వచ్చినాయి, వివిధ సమస్యల పై బాధితుల నుండి వచ్చిన అర్జిలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదుల పై ఆయా పోలీసు స్టేషన్ ల అధికారులతో మాట్లాడరు. పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పౌరులు చట్టానికి లోబడి నడుచుకోవాలి, చట్ట ఉల్లంగణ చర్యలకు పాల్పడిన, ప్రజలను ఇబ్బందులకు గురి చేసిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవ్వరూ కూడా గొడవలు పెట్టుకోవద్దు, గ్రామాల్లో అసత్య సమాచారం ప్రచారం చేయవద్దు, సోషల్ మీడియాలో అనుచిత వాక్యలు చేయవద్దు అన్నారు. ఆయన వెంట అదనపు ఎస్పీ నాగేశ్వర రావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సందేశ్‌ఖాలీ ఆగడాలపై దర్యాప్తు

**సీబీఐ దర్యాప్తుపై స్టే కోరిన మమత ప్రభుత్వం**

**వ్యక్తుల ప్రయోజనాల కోసం కోర్టులను ఆశ్రయిస్తారా**

**తీవ్రంగా మందలించిన సుప్రీం కోర్టు**

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

సందేశ్‌ఖాలీ ఆగడాలపై దర్యాప్తు విషయంలో పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు మందలించింది. వ్యక్తుల ప్రయోజనాలు కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానాన్ని ఎలా ఆశ్రయిస్తుందని ప్రశ్నించింది. సందేశ్‌ఖాలీ అంశంలో సీబీఐ దర్యాప్తుపై స్టే ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ బీఆర్ గవయ్, జస్టిస్ సందీప్‌మెహతా నేతృత్వంలోని బెంచ్ విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. దీనిపై పశ్చిమబెంగాల్ తరపున హాజరైన న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. 'ఈ కేసు విచారణ సందర్భంగా హైకోర్టు కొన్ని వ్యాఖ్యలు చేసింది. ఇవి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉండటంతో స్పందించాం. నాడు హైకోర్టు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర ప్రభుత్వ వ్యవస్థ నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేవిగా ఉన్నాయి. ఎటువంటి మార్గదర్శకాలు జారీ చేయకుండానే సీబీఐ దర్యాప్తునకు సహకరించాలని పేర్కొంది' అని తెలిపారు. దీనిపై సుప్రీం స్పందిస్తూ.. హైకోర్టు వ్యాఖ్యలతో బాధపడితే రికార్డుల నుంచి ఆ వ్యాఖ్యలను తొలగించాలని కోరవచ్చని న్యాయస్థానం సూచించింది. అనంతరం వేసవి సెలవుల తర్వాత వాదనలు వింటామని పేర్కొంది. ప్రస్తుతం సందేశ్‌ఖాలీలో ఈడీపై దాడి కేసును సీబీఐ దర్యాప్తు చేస్తోంది. అదే సమయంలో అక్రమంగా వ్యవసాయ భూములను ఆక్రమించుకొని చేపల చెరువులుగా మారుస్తుండటం, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడిన ఘటనలపై కూడా విచారణ చేస్తోంది. రేషన్ బియ్యం కుంభకోణం' కేసులో నిందితుడిగా ఉన్న షాజహాన్ షేక్ ఇంట్లో తనిఖీల కోసం వెళ్లిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బృందంపై ఆయన అనుచరులు జనవరి 5న దాడి చేసిన విషయం తెలిసిందే. నాటినుంచి షాజహాన్ కనిపించకుండా పోయారు. ఆయన్ని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సందేశ్‌ఖాలీ ప్రాంత ప్రజలు హింసాత్మక నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలో షాజహాన్‌పై అత్యాచార ఆరోపణలు చేస్తూ స్థానిక మహిళలు చేసిన ఆందోళన దుమారం రేపింది. తీవ్ర వివాదాస్పదంగా మారిన ఈ కేసును హైకోర్టు తీవ్రంగా పరిగణించడంతో చివరకు ఫిబ్రవరి 29న షాజహాన్ ను పోలీసులు అరెస్టు చేశారు.

## ఈఏపీసెట్ పరీక్షల హాల్‌టికెట్లు విడుదల

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు జరగనున్న టీఎస్ ఈఏపీసెట్ పరీక్షల హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. ఫార్మసీ విభాగానికి సంబంధించిన హాల్‌టికెట్లను మాత్రమే విడుదల చేసిన అధికారులు.. ఇంజినీరింగ్ స్ట్రీమ్ హాల్‌టికెట్లను మే 1న అందుబాటులోకి తేనున్నారు. విద్యార్థులు తమ రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను ఎంటర్ చేసి తమ హాల్ టికెట్లు పొందొచ్చు. మే 7 నుంచి 11వ తేదీ వరకు టీఎస్ ఈఏపీసెట్ పరీక్షలు జరగనుండగా.. మే 7, 8 తేదీల్లో అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగానికి సంబంధించిన పరీక్షలు జరగనున్నాయి. మే 9, 10, 11 తేదీల్లో ఇంజినీరింగ్ స్ట్రీమ్ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ ఏడాది ఈఏపీ సెట్‌కు మొత్తంగా దాదాపు 3.54 లక్షల మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్లు చేసుకోగా.. అగ్రికల్చర్ అండ్ ఫార్మా విభాగానికి 1,00,260 మంది దరఖాస్తు చేసుకున్నట్లు ఈఏపీసెట్ కన్వీనర్ డీన్ కుమార్ వెల్లడించారు. మిగతా అందరూ ఇంజినీరింగ్‌కు దరఖాస్తు చేశారని తెలిపారు.

## బెంగాల్ ప్రభుత్వానికి సుప్రీంలో ఊరట

**టీచర్ల నియామకంపై హైకోర్టు ఉత్తర్వులపై స్టే**

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

టీచర్ల నియామకాలకు సంబంధించిన కేసులో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రభుత్వానికి ఊరట లభించింది. 24 వేల టీచర్ల నియామకాన్ని పూర్తిగా రద్దు చేసి, సీబీఐ విచారణ చేపట్టాలని కోల్‌కతా హైకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పును టీఎంసీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. ఈ క్రమంలో సోమవారం విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు.. ఈ కేసులో పశ్చిమ బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్‌కు చెందిన ప్రభుత్వ అధికారులపై లోతుగా దర్యాప్తు చేయాలన్న సీబీఐకి ఇచ్చిన ఆదేశాలపై తాజాగా స్టే విధించింది. 2016 నాటి టీచర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్ రిక్రూట్‌మెంట్‌లో అవకతవకలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో ఇటీవల కోల్‌కతా హైకోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. అప్పటి మొత్తం రిక్రూట్‌మెంట్‌ను రద్దు చేయాలని... ఇప్పటివరకు టీచర్లు తీసుకున్న జీతాలను వడ్డీతో సహా చెల్లించాలని తీర్పు ఇచ్చింది. ఇక ఈ రిక్రూట్‌మెంట్ పక్రియపై పశ్చిమ బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్‌ను మరింత దర్యాప్తు చేయాలని సీబీఐని ఆదేశించిన విషయం తెలిసిందే. కోల్‌కత హైకోర్టు తీర్పుపై దీదీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీంతో తాజాగా సీబీఐ దర్యాప్తుపై సుప్రీం కోర్టు స్టే విధించింది. ఈ కేసుపై సుప్రీం కోర్టు తదుపరి విచారణను మే 6 తేదీకి వాయిదా వేసింది. ఇప్పటికే ఈ వ్యవహారంలో సీబీఐ మాజీ విద్యాశాఖ మంత్రి పార్థా చటర్జీ, పశ్చిమ బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్‌లోని పలువురు అధికారులను సీబీఐ అరెస్ట్ చేయటం గమనార్హం.

# ల్యాండ్ టైటిల్ యాక్ట్‌తో భూములు హాంఫట్

**మపన భూములు లాక్కునే దుష్టపన్నాగం**

**ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కన్నా ఎపి స్కామ్ పెద్దది**

**ఐదేళ్లుగా బటన్ నొక్కే నాటకాలతో ప్రజలకు బురిడీ**

**ఐదేళ్ల జగన్ పాలనలో ఎపి సర్వనాశనం**

**డోన్ సభలో టిడిపి అధినేత చంద్రబాబు నిప్పులు**



**నంద్యాల, అక్షిత ప్రతినిధి :**

ల్యాండ్ టైటిల్ యాక్ట్‌తో జగన్ ప్రభుత్వం భూములు దోచుకునేందుకు కుట్ర పన్నిందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. మన భూములు మనకు దక్కకుండా సీఎం జగన్ చేస్తారని విరుచుకుపడ్డారు. ప్రజల ఆస్తులు దోచుకునేందుకు కుట్ర పన్నారని విమర్శించారు. నంద్యాల జిల్లాలోని డోన్‌లో 'ప్రజాగళం' భారీ బహిరంగ సభలో సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. జే బ్రాండ్స్ రద్దు చేసే బాధ్యత తనదని.. మద్యం ధరలను తగ్గిస్తామని మాటిచ్చారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కంటే.. ఏపీ లిక్కర్ స్కాం పెద్దదని ఆరోపించారు. డోన్ గంజాయి మయంమైందన్నారు. జగన్ బటన్ నొక్కుతానని ఐదేళ్లు నాటాకాలాడారని.. ఆయన బటన్ నొక్కితే కంటిపై పడిందని సెటైర్లు గుప్పించారు. లేని గులకరాయి నాటకం రక్తి కట్టిందన్నారు. ఐదేళ్లలో ప్రజల జీవన ప్రమాణాలు పడిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఏపీ సర్వనాశనమైందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. రైతు కూలీలు దీనావస్థలో ఉన్నారని చెప్పుకొచ్చారు. హార్టికల్చర్‌ను నిర్వీర్యం చేశారని చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అధికారంలోకి వస్తే మసీదులు కూల్చి వేస్తామని అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మసీదులు నిర్మించిన పార్టీ టీడీపీ, ముస్లింలకు సంక్షేమ పథకాలు ఇచ్చామని గుర్తుచేశారు. టీడీపీ హయాంలో ముస్లింలకు ఎపుడూ అన్యాయం జరగదన్నారు.రాష్ట్రంలో దొంగలు పడ్డారని.. మే 13న వారిని పట్టుకోవడానికి సిద్ధమా అని అడిగారు. పిట్ట కథలు, కట్టుకథల మంత్రికి కాలం చెల్లిందని విమర్శించారు. ఆయనకు రాజకీయ సన్యాసం తప్పదని హెచ్చరించారు. హరికథలు చెప్పే మంత్రి వల్ల ఏమైనా బాగుపడ్డారా అని ప్రశ్నించారు. ఆర్థిక మంత్రి అంటే అప్పుల మంత్రి అని అర్థమని ఎద్దేవా చేశారు. బుగ్గన రాష్ట్రం అప్పు కడతారా అని నిలదీశారు. మే 13 తర్వాత బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి డోన్‌లో ఉంటాడో పారిపోతాడో తెలియదన్నారు. ఈ ఎన్నికలు విధ్వంసకర పాలనకు అభివృద్ధికి సవాల్ అని చెప్పుకొచ్చారు. ధర్మానికి , ఆ ధర్మానికి మధ్య ఈ ఎన్నికల పోరాటమన్నారు. ఇక్కడ ఆర్థిక మంత్రి బుగ్గనకు అక్కడ జగన్ కు ఒళ్లంతా అహంకారమెక్కిందని ఫైర్ అయ్యారు. వీరికి కొవ్వు తగ్గించాలని మందలించారు. అహంకారంతో జగన్ విధ్వంసం చేసి వ్యవస్థలన్నింటినీ నాశనం చేశారని మండిపడ్డారు. మీ జీవితాలను చీకటి మయం చేసిన దొంగలను వదిలిపెడతారా అని నిలదీశారు.వైసీపీ శాశ్వతంగా అధికారంలో ఉండిపోతుందని అనుకున్నారని... కానీ ఐదేళ్ల తర్వాత మీ దగ్గరికి రావాలని మరిచి పోయారన్నారు. సైకో ముఖ్యమంత్రి పరదాలు కట్టుకొని తిరుతాడని.. ఎన్నికల ముందు ఇప్పుడు మీ ముందుకు వచ్చాడన్నారు.ప్రజలకు ఏమి చేశాడో మీడియా ముఖ్యంగా సైకో ముఖ్యమంత్రి ఏనాడైనా చెప్పాడా అని ప్రశ్నించారు. డోన్‌లో జన ప్రభంజనాన్ని చూస్తే వైసీపీకి కాలం చెల్లిందని హెచ్చరించారు. పరిపాలన అంటే అప్పులు చేయడం, అరికట్టలు చేయడం కాదని బుగ్గన నేర్చుకోవాలని హితవు పలికారు. ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయాలని అన్నారు. జగన్ రంగుల పిచ్చోడని.. రూ. 3000 కోట్లు రంగులకు ఖర్చు పెట్టారని విమర్శించారు. బడికి, గుడికి.. చెట్టుకు, పుట్టకు రంగులు వేశారని ధ్వజమెత్తారు. సాక్షి పేపర్‌కు ప్రకటనల కింద రూ.1000 కోట్లు ఇచ్చారని ధ్వజమెత్తారు. సలహాదారులకు రూ. 700 కోట్లు ఖర్చు పెట్టారన్నారు. రాయలసీమలో ప్రాజెక్టుల కోసం ఖర్చు పెట్టారా అని నిలదీశారు. మీ భూములను జగన్ రెడ్డి పేరుతో రాసుకుంటున్నారని.. ఇది చాలా ప్రమాదకరమైన విషయమన్నారు. బ్రిటిష్ కాలం నాటి నుంచి భూముల వివరాలు ఉన్నాయని... రేపు రాబోవు రోజుల్లో మీ పేరు మీద ఏమీ ఉండవని చెప్పారు. జగన్‌ను ఈ ఎన్నికల్లో గెలిపిస్తే మీ జీవితాలు తారుమారవుతాయని హెచ్చరించారు. భూములను కొట్టేయడానికి ఈ సైకో జగన్ ప్రణాళిక తయారు చేసుకున్నారని ఆరోపించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కింద రికార్డులు మార్చి దుర్మార్గులు వారి పేరు మీద మార్చుకుంటారని ధ్వజమెత్తారు. జగన్ 5 ఏళ్లలో వ్యవసాయని అస్తవ్యస్తంగా మార్చారని ఫైర్ అయ్యారు. రైతులను నష్టం చేశారని, రైతు కూలీలు దినావస్థలో ఉన్నారని చెప్పుకొచ్చారు. తన హయాంలో 90? తో డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చానని.. రాష్ట్రంలో వ్యవసాయం ఎత్తిపోయిందని చెప్పారు.కూటమి అధికారంలోకి వస్తే అన్నదాతలను ఆదుకుంటామని.. ప్రతి రైతుకు 20వేల రూపాయల ఆర్థిక సాయం చేస్తానని హామీ ఇచ్చారు.మాజీ మంత్రి వివేకానందారెడ్డిని చంపిన హంతకులను జగన్ కాపాడుతున్నారని ధ్వజమెత్తారు. బుగ్గనకు ఏమి తెలీదంట..నంగనాచి ఆంట అని ఎద్దేవా చేశారు.తనకు విశ్వసనీయత లేదని చెబుతున్నారని.. తన విశ్వసనీయత ఏ మారుమూలకు వెళ్లినా తెలుస్తుందని చెప్పుకొచ్చారు. ప్రజా వేదిక, రాజధాని విధ్వంసం అంటే ఎవరి పేరు చెబుతారని ప్రశ్నించారు. ఏపీకి 10 ఏళ్లయినా రాజధాని లేదని.. రాజధాని లేకుండా సైకో, దుష్టుడు చేశారని దుయ్యబట్టారు. తనది సామాజిక న్యాయం, జగన్‌ది సామాజిక ద్రోహమని అన్నారు. అన్ని కులాలకు న్యాయం చేసే బాధ్యత తనదని మాటిచ్చారు. ధర్మవరం సుబ్బారెడ్డిని ఒప్పించి టికెట్ కోట్లకు ఇచ్చానని చెప్పారు. సుబ్బారెడ్డికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. మాదిగలకు, మాలలకు సమ న్యాయం చేస్తామన్నారు. రాయలసీమలో బలిజలకు వైసీపీ ఒక్క సీటు అయినా ఇచ్చిందా అని నిలదీశారు. బలిజలకు రెండు సీట్లు కూటమి ఇచ్చిందని చంద్రబాబు తెలిపారు.

# పెన్షన్ల పంపిణీలో రాజకీయం

**ప్రభుత్వ యంత్రాంగం ఉన్నా చోద్యం కావాలనే జగన్ నాటకాలు: చంద్రబాబు**

**కర్నూలు, అక్షిత ప్రతినిధి :**

పెన్షన్ పంపిణీలో ఏపీ ప్రభుత్వం నిర్ణయంపై టీడీపీ అధినేత నారా చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ఇంటి వద్దే పెన్షన్ పంపిణీ చేసే సిబ్బంది ఉన్నప్పటికీ వైసీపీ ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదని చంద్రబాబు ప్రశ్నించారు. ఏపీ వ్యాప్తంగా 1.26 లక్షల సచివాలయం సిబ్బంది, 15 వేల మంది పంచాయతీ కార్యదర్శులు, 5 వేల మంది వెలుగు సిబ్బంది, 5 వేల మంది వ్యవసాయ సిబ్బంది, 3 వేల మంది హార్టికల్చర్ సిబ్బంది గ్రామ స్థాయిలో ఉన్నట్లు తెలిపారు. వీరితో పెన్షన్ పంపిణీ చేయిస్తే ఒక్కొక్కరు 45 మందికి మాత్రమే పెన్షన్ ఒక్కరోజులో ఇవ్వొచ్చని చంద్రబాబు స్పష్టం చేశారు. కర్నూలు జిల్లా గూడూరులో చంద్రబాబు క్యాంప్ సైట్ లో సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 'ఏపీ సీఎం వైఎస్ జగన్ తన బాధ్యతలను విస్మరించారు. జవాబుదారీ తనానికి బదులుగా ఎం శవరాజకీయాలు చేస్తున్నాడు. ఇంటి వద్దే పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉన్నా, స్వార్థ ప్రయోజనాల కోసం అలా కుదరదని చెప్తున్నారు. వాలంటీర్లతో పెన్షన్ పంపిణీ చేయొద్దని ఎన్నికల సంఘం చెప్పింది. పెన్షన్ల పంపిణీని ఏపీ ప్రభుత్వం రాజకీయం చేస్తోంది. ఏప్రిల్ 1వ తేదీన పెన్షన్లు ఇవ్వాల్సి ఉన్నా, డబ్బుల్లేక 3వ తేదీన పెన్షన్ ఇవ్వాలని మార్చి 28న సర్క్యులేషన్ విడుదల చేశారు. వాలంటీర్లతో పెన్షన్లు పంపిణీ చేయొద్దని మార్చి 29న ఎన్నికల సంఘం ఆదేశాలు ఇచ్చింది. డబ్బులు లేక పెన్షన్లు వాలంటీర్లతో పంపిణీ చేయలేదు, అదే సమయంలో వైసీపీ నేతలు వృద్ధులను ఎండలో పదేపదే సచివాలయాల చుట్టూ తిప్పించారు. ఈ కుట్రల కారణంగా 33 మందిని చనిపోయారు. ఆ మరణాలు ప్రభుత్వ హత్యలే. వారు ఆత్మహత్య చేసుకోలేదు' అని వివరించారు. ఏప్రిల్ నెలకు సంబంధించి వైసీపీ చేసిన కుట్ర, కుతంత్రం వల్ల 33 మంది ప్రాణాలు కోల్పోయారు. నెల రోజుల కిందటి కుట్రలను జగన్ మోచేతి నీళ్లు తాగే అధికారులు అమలు చేస్తున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉంటే ప్రభుత్వ యంత్రాంగం ఎన్నికల కమిషన్ (ఇఅ) కింద పని చేయాలి. సీఎస్, గవర్నర్, ఎన్నికల కమిషన్ ను కలిసి పెన్షన్లు ఇంటి వద్దే పంపిణీ జరిగేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశాం. సచివాలయాల్లో ఇవ్వకుండా నేరుగా ఇంటి వద్దే ఇవ్వొచ్చు. ఈసీ మాట పెడచెవిన పెట్టి.. పెన్షనర్ల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని చెబుతున్నారు. బ్యాంక్ అకౌంట్ లేని వాళ్లకు మాత్రమే ఇళ్లకు వెళ్లి పింఛన్ పంపిణీ చేసేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. 65,49,000 మంది లబ్దిదారుల్లో 45.92 లక్షల మంది అకౌంట్లు దొరికాయని చెబుతున్నారు. ఏప్రిల్ నెల సమయంలో లేని బ్యాంక్ అకౌంట్లు...ఇప్పుడు ఎలా వచ్చాయని చంద్రబాబు ప్రశ్నించారు. 25 శాతం మందికి అకౌంట్లు లేవని ప్రభుత్వానికి ఇప్పుడెలా తెలిసిందని,భోగస్ రిపోర్టులతో కాలయాపన కాకుండా ఇంటి వద్దే పింఛన్లు పంపిణీ చేయాలని చంద్రబాబు సూచించారు. బ్యాంకు అకౌంట్లో పింఛన్ డబ్బులు వేస్తే.. వాళు ఎండలో బ్యాంకులు, ఏటీఎంలకు క్యూ కట్టి ప్రాణాలు పోతే ఏపీ ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని చంద్రబాబు హెచ్చరించారు. ఓటర్ స్లిప్పులు ఇచ్చేందుకు 41,230 మంది బీఎల్వోలుగా పని చేస్తున్నారని.. వీరితో పెన్షన్లు పంపిణీ చేస్తే పక్రియ ఈజీగా పూర్తవుతుందన్నారు. ఎన్నికల నాటికి స్లిప్పులు కూడా ఇవ్వవచ్చని సూచించారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com

సినిమా
CINEMA


# పుష్పలో ముందు సుహాస్‌ను అనుకున్నా

## మనసులో మాట చెప్పిన సుకుమార్





అల్లు అర్జున్ హీరోగా తాను తెరకెక్కించిన బ్లాక్ బస్టర్ మూవీ 'పుష్ప' లోని ఫ్రెండ్ క్యారెక్టర్‌కు ముందుగా సుహాస్‌ని అనుకున్నామని దర్శకుడు సుకుమార్ తెలిపారు. 'ప్రసన్నవదనం' ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరై, ఈ ఆసక్తికర విషయం పంచుకున్నారు. సుహాస్ హీరోగా అర్జున్ వై.కె. తెరకెక్కించిన చిత్రమిది. పాయల్ రాధాకృష్ణ, రాశీసింగ్ హీరోయిన్లు. మే 3న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర బృందం హైదరాబాద్‌లో ఈవెంట్‌ను శుక్రవారం నిర్వహించింది. సతీసమేతంగా సుకుమార్, మరో దర్శకుడు బుచ్చిబాబు హాజరయ్యారు. 'సుహాస్.. నువ్వుంటే నాకు, అల్లు అర్జున్‌కు ఇష్టం. నీ ఎదుగుదల చూస్తున్నాం. 'పుష్ప'లోని హీరో ఫ్రెండ్ క్యారెక్టర్ కేశవగా ముందు నిన్నే అనుకున్నాం. కానీ, అప్పటికే హీరోగా చేస్తున్న నిన్ను ఆ రోల్‌కి ఎంపిక చేయడం బాగోదనిపించింది. నాని నటన నాకు బాగా ఇష్టం. సుహాస్.. ఫ్యూచర్ నానిలా అనిపిస్తున్నాడు. సహజ నటుడు నాని కాబట్టి సుహాస్‌ని మట్టి నటుడు అనాలేమో. అంతగా ఆయా పాత్రల్లో ఇమిడిపోతాడు. ఈ సినిమాలో రాశీసింగ్, పాయల్ రాధాకృష్ణ చక్కగా నటించారు' అని ప్రశంసించారు. తన వద్ద అసిస్టెంట్‌గా పనిచేసిన అర్జున్ గురించి మాట్లాడుతూ.. 'నేను 'జగడం' సినిమా రూపొందిస్తున్న సమయంలో అర్జున్ నన్ను కలిశాడు. 'మీ 'ఆర్య' చిత్రం నాకు బాగా నచ్చింది సర్. మీ వద్ద పని చేయాలనుకుంటున్నా' అని అన్నాడు. టీమ్‌లో జాయిన్ చేసుకున్నా. చాలా అమాయకుడు. కానీ, లాజిక్ ఉన్నవాడు. అర్జున్, మరో అసిస్టెంట్ తోట శ్రీనుతో కలిసి 23 రోజుల్లో '100శాతం లవ్' స్టోరీ రాశా. అప్పటి నుంచి నా ప్రతి సినిమాకి వీరిద్దరు పనిచేశారు. వీళ్లతోపాటు ఒక్కో చిత్రానికి ఒక్కొక్కరు యాడ్ అవుతూ ఉండేవారు. అర్జున్ బిజీగా ఉండడంతో నేను లాజిక్ ఉన్న సినిమాలను మానేశా. అర్జున్ ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించాడు. థియేటర్‌కు వెళ్లి సినిమా చూడండి.. నా అర్జున్‌ని సపోర్ట్ చేయండి' అని ప్రేక్షకులకు విజ్ఞప్తి చేశారు.



# హాలీవుడ్‌లోనూ అవే కష్టాలు: ప్రియాంక

బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా కొనసాగుతూనే హాలీవుడ్‌లో స్థిరపడ్డారు ప్రియాంక చోప్రా. అక్కడకు వెళ్లిన తొలినాళ్లలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నట్లు తెలిపారు. అక్కడి వారెవరూ కనీస గౌరవం ఇవ్వలేదన్నారు. 'భారత్‌లో ఉన్నప్పుడు హాలీవుడ్ ప్రముఖ మ్యాగజైన్‌ల కవర్‌పై నా ఫొటో ఆరుసార్లు వచ్చింది. విదేశాలకు వచ్చాక ఎవ్వరూ కనీసం నాతో ఒక మీటింగ్ కూడా నిర్వహించలేదు. ఎన్నో ఎదురుదెబ్బలు, తిరస్కరణలు అనుభవించాను. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మౌనంగా నా పని నేను చేశాను. అదే ఈరోజు హాలీవుడ్‌లోనూ నాకు గుర్తింపు రావడానికి కారణమైంది. భారత్ నుంచి ఇక్కడకు రాగానే ఎంతో భయపడ్డాను. నాకు తెలియని పరిశ్రమ, పలకరించేవారు ఎవ్వరూ లేరు. ఒక్కోసారి అర్ధరాత్రి సమయంలో ఒంటరిగా ఉన్న భావన మనసును కుంగదీసేది. అయినా ధైర్యంగా ముందుకు సాగాను' అని చెప్పారు. గతంలో ప్రియాంక ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. బాలీవుడ్ లోని రాజకీయాలకు విసిగిపోవడం వల్లే హాలీవుడ్ లో స్థిరపడ్డాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 'హిందీ చలన చిత్ర పరిశ్రమలో నన్ను ఓ మూలకు తోసేశారు. ఎవరూ నాకు అవకాశాలు ఇవ్వట్లేదు. పలువురితో విభేదాలు ఏర్పడ్డాయి. అక్కడ రాజకీయాలు ఉంటాయి. వాటితో నేను విసిగిపోయా. అందుకే బాలీవుడ్ నుంచి బ్రేక్ తీసుకోవాలనిపించింది. అలా అమెరికా వచ్చేశా' అని చెప్పారు. ఇటీవల తన భర్తతో కలిసి 'లవ్ అగైన్' తో అలరించిన ప్రియాంక.. 'హెడ్ ఆఫ్ స్టేట్' అనే యాక్షన్ కామెడీ చిత్రంలో నటిస్తున్నారు. అలాగే త్వరలో విడుదల కానున్న 'టైగర్' అనే డాక్యుమెంటరీలో అంబా అనే ఆడపులి పాత్రకు తన గొంతు అందిస్తున్నారు.





# ఓటీటీలోకి వస్తున్న 'మంజుమ్మల్ బాయ్స్'

మలయాళ చిత్రసీమలో సంచలనం సృష్టించిన చిత్రం 'మంజుమ్మల్ బాయ్స్' ఇటీవల విడుదలైన ఈ థ్రిల్లర్ తెలుగులోనూ మంచి టాక్ తెచ్చుకుంది. ఇప్పుడీ చిత్రం ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు రెడీ అయింది. డిస్నీ హాట్‌స్టార్ వేదికగా మే5 నుంచి స్ట్రీమింగ్ కానుంది. 2006లో జరిగిన వాస్తవ సంఘటనలను ఆధారంగా చేసుకుని దర్శకుడు చిదంబరం ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. సౌబిన్ షహిర్, గణపతి, ఖలీద్ రెహమాన్, శ్రీనాథ్‌భాసి, షా జార్జ్ మరియన్, లాల్ జూనియర్ కీలక పాత్రల్లో నటించారు.కేరళలోని కొచ్చికి చెందిన కుట్టన్ , సుభాష్ (శ్రీనాథ్)తో పాటు ?స్నహితులందరూ సొంత ఊళ్లోనే చిన్నాచితకా ఉద్యోగాలు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. ఈ గ్యాంగ్‌కు మంజుమ్మల్ బాయ్స్ పేరుతో ఓ అసోసియేషన్ ఉంటుంది. వీరంతా కలిసి ఓసారి కొడైకెనాల్ టూర్‌కు వెళ్తారు. ఈ విహారయాత్రకు సుభాష్ మొదట రానని చెప్పినా కుట్టన్ బలవంతం మీద ఆఖరి నిమిషంలో కార్ ఎక్కుతాడు. మంజుమ్మల్ బ్యాచ్ కొడైకెనాల్‌లోని అందమైన ప్రదేశాలన్నీ చూశాక ఆఖరిలో గుణ కేవ్స్ చూడటానికి వెళ్తారు. ఆ గుహలు బయట నుంచి చూడటానికి ఎంత రమణీయంగా ఉంటాయో.. అంతే ప్రమాదకరం కూడా. ఎందుకంటే అక్కడ వందల అడుగుల లోతున్న ఎన్నో ప్రమాదకరమైన లోయలున్నాయి. వాటిలో డెవిల్స్ కిచెన్ కూడా ఒకటి. దాదాపు 150 అడుగులకు పైగా లోతున్న ఆ లోయలో 13మందికి పైగా పడిపోయారు.. వీరిలో ఏ ఒక్కరూ ప్రాణాలతో తిరిగిరాలేదు. అందుకే గుణ కేవ్స్‌లోని ఆ ప్రమాదకర లోయలున్న ప్రాంతాలున్న చోటుకు వెళ్లడాన్ని అటవీశాఖ వారు.. పోలీసులు నిషేధించారు. కానీ, మంజుమ్మల్ బాయ్స్ అక్కడున్న అటవీ సిబ్బంది కళ్లుగప్పి.. ఫెన్సింగ్ దాటి గుణ కేవ్స్‌లోని ఆ ప్రమాదకరమైన ప్రదేశానికి వెళ్తారు. మరి ఆ తర్వాత ఏమైంది? ఆ లోయ నుంచి సుభాష్‌ను ప్రాణాలతో కాపాడి తీసుకురావడానికి తోటి స్నేహితులంతా ఏం చేశారు? అన్నది ఈ సినిమా ఇతివృత్తం.

# ప్రేమబంధానికి శృతి గుడ్‌బై

అగ్ర కథానాయిక శృతిహాసన్ తన ప్రేమబంధానికి గుడ్‌బై చెప్పిందా? అంటే ఔననే అంటున్నాయి ముంబయి సినీ వర్గాలు. డూడుల్ ఆర్టిస్టు శాంతను హజారికాతో ఈ భామ కొంతకాలంగా ప్రేమలో ఉన్న విషయం తెలిసిందే. తన లవ్‌ఫ్గ÷ర్‌పై శృతిహాసన్ బహిరంగంగా ఎప్పుడూ స్పందించనప్పటికీ.. ప్రియుడితో తీయించుకున్న ఫొటోలను తరచుగా సోషల్‌మీడియాలో పోస్ట్ చేసేది. ఈ జంట ముంబయిలో సహజీవనం సాగిస్తున్నారనే వార్తలు కూడా వచ్చాయి. తాజా సమాచారం ప్రకారం ఈ జంట విడిపోయినట్లు తెలిసింది. వ్యక్తిగత కారణాల వల్ల విడిపోయారని, పరస్పర అంగీకారంతోనే తమ బంధానికి గుడ్‌బై చెప్పుకున్నారని వార్తలొస్తున్నాయి. ఈ ప్రచారానికి బలం చేకూరుస్తూ ఈ ప్రేమజంట సోషల్‌మీడియాలో ఒకరినొకరు అన్‌ఫాలో అయ్యారు.





# ఆరోగ్యానికే తొలి ప్రాధాన్యం అన్న సమంత

స్టార్ హీరోయిన్ సమంత తాజాగా తన అభిమానుల గురించి కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకుంది. ఇంతమంది అభిమానులను సొంతం చేసుకోవడం చిన్న విషయం కాదని చెప్పుకొచ్చింది. తన మాటను గౌరవించే అభిమానులు ఉండటం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపింది. ఇక తన అభిమానుల్లో చాలామందికి వినోదం, ఫ్యాషన్, మేకప్‌పై ఆసక్తి ఎక్కువ ఉంటుందని పేర్కొంది. వారిని చూసి ఎన్నో విషయాలపై తన అభిప్రాయాన్ని మార్చుకున్నానని, కొత్త అంశాలపై అవగాహన వచ్చినట్లు తెలిపింది. తన మాటలు కొద్దిమందిపై ప్రభావం చూపినా తనకు ఆనందమేనని పేర్కొంది. వీటి ద్వారా కొంతమంది లో అయినా మార్పు తీసుకురాగలిగితే అంతకు మించి తానేం కోరుకోను అంటూ చెప్పుకొచ్చింది. ఇక తన మనసుకు నచ్చిందే చేస్తానని సమంత ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ఏ నిర్ణయం తీసుకున్నా అది సరైనదా.. కాదా, అని ఒకటికి రెండు సార్లు ఆలోచిస్తానని తెలిపింది. మానసికంగా ప్రశాంతంగా లేకపోతే శారీరకంగా కూడా ఫిట్‌గా ఉండలేదని పేర్కొంది. అందుకే తానెప్పుడూ మెంటల్ హెల్త్‌కు ప్రాధాన్యత నిస్తానని వెల్లడించింది. అందుకోసం అవసరమైన వ్యాయామాలు కూడా చేస్తుంటానని వివరించింది.



# ఆరో విడత సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

## 57 లోక్ సభ స్థానాలకు మే 25న పోలింగ్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఆరో విడత సార్వత్రిక ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆరోవిడత లోక్ సభ ఎన్నికలు జరిగే నియోజకవర్గాల్లో నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ మొదలవుతుంది. ఈ విడతలో బిహార్, హర్యానా, జార?ండ్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఢిల్లీ రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. 6 రాష్ట్రాలు, 1 కేంద్రపాలిత ప్రాంతాల్లోని 57 లోక్ సభ స్థానాలకు మే 25న పోలింగ్ జరగనుంది. అభ్యర్థులు మే 6వ తేదీలోగా నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. మే 7న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు మే 9తో ముగుస్తుంది. ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకూ 7 దశల్లో జరిగే ఎన్నికల ఫలితాలు జూన్ 4వ తేదీన వెలువడుతాయి. ఇప్పటికి 2 దశల్లో లోక్ సభ, కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాయి. ఏప్రిల్ 19న 21 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 102 నియోజకవర్గాల్లో తొలిదశ పోలింగ్ జరగగా.. 62 శాతంకు పైగా ఓటింగ్ నమోదైంది. ఏప్రిల్ 26న జరిగిన రెండో దశ ఎన్నికలు జరిగాయి.

# ఓటమి భయంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ జతకట్టాయి

## 400 సీట్లలో బీజేపీ

## విజయం సాధించేలా ముందుకు

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆశాభావం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

లోక్ సభ ఎన్నికల వేళ ఓటమి భయంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు బిజెపిని నిలువరించే ఆలోచనతో జతకట్టార్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు తోడుగా ఎంఐఎం పార్టీ కుమ్మక్కై తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. రిజర్వేషన్లు తీసేస్తారని, హైదరాబాద్?ను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటిస్తారని తప్పుడు ప్రచారం చేస్తూ తలాతోక లేకుండా వ్యవహరిస్తున్నాయన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో కిందస్థాయి నాయకులెవ్వరూ వారి మాటలను నమ్మడం లేదని చెప్పారు. హైదరాబాద్?లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు.. మజ్లిస్ పార్టీ గెలుపు కోసం ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. ఓల్డ్ సిటీలో ఓవైసీని గెలిపించాలని పార్టీ హైకమాండ్ నుంచి ఆదేశాలొచ్చాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఫిరోజ్ ఖాన్ బహిరంగంగా చెప్పారన్నారు. తెలంగాణలో అనేక నియోజకవర్గాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు సైలంట్?గా కనపడుతున్నాయన్నారు. రిజర్వేషన్ల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన అవాస్తమని అన్ని వర్గాల ప్రజలకు అర్థమైనట్లు తెలిపారు. గత శాసనసభ ఎన్నికల్లో 6 గ్యారంటీలు ఇచ్చి, 100 రోజుల్లో అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. గ్యారంటీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు. దేశంలో నరేంద్ర మోదీ చేసిన అభివృద్ధి పనులు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఒక్క అవినీతి ఆరోపణ లేకుండా.. నీతి, నిజాయితీతో నరేంద్ర మోదీ ప్రభుత్వం పాలన అందిస్తోందని కొనియాడారు. నరేంద్ర మోదీ అన్ని వర్గాల ప్రజల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో 400 సీట్లలో విజయం సాధించేలా ముందుకెళ్తున్నారని తెలిపారు. భారతీయ జనతా పార్టీ చివరి శ్వాస వరకు పేద ప్రజలకు రిజర్వేషన్లను మరింత సమర్థవంతంగా అమలు జరిగేలా కృషి చేస్తుందని స్పష్టం చేశారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు, పేదలకు మరింత మేలు జరగాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ కూడా మరింత స్పష్టంగా చెప్పారు. ఆ విషయాన్ని భారతీయ జనతా పార్టీ తరఫున పునరుద్ఘాటిస్తున్నామన్నారు. రిజర్వేషన్ల విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. తన మాటలు వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తెలంగాణ ప్రజలు నమ్మకూడదని కోరుతున్నానన్నారు.

# నేడు తెలంగాణ పదో తరగతి ఫలితాలు

## విడుదలకు విద్యాశాఖ

## ఏర్పాట్లు పూర్తి

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ పదో తరగతి పరీక్షల ఫలితాల కోసం ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న విద్యార్థులకు అలర్ట్. పదో తరగతి ఫలితాలను విడుదల చేసేందుకు విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. నేడు ఉదయం 11 గంటలకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలో సెక్రటరీ బుర్రా వెంకటేశం టెన్త్ ఫలితాలను విడుదల చేయనున్నారు. ఈ మేరకు ఇప్పటికే విద్యాశాఖ ప్రకటన కూడా వెలువరించింది. టెన్త్ ఫలితాల ప్రకటన అనంతరం టీవీ9 తెలుగు అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను నేరుగా ఒక్క క్లిక్‌తో చెక్ చేసుకోవచ్చు. కాగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2023-24 విద్యా సంవత్సరానికి గానూ మార్చి 18 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు 2,676 పరీక్ష కేంద్రాలలో పదో తరగతి పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు దాదాపు 5 లక్షలకు మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఓ వైపు పరీక్షలు జరుగుతుండగానే మూల్యాంకన ప్రక్రియ కూడా ప్రారంభించగా.. ఏప్రిల్ 20 నాటికి మూల్యాంకన ప్రక్రియ కూడా పూర్తి చేశారు. పది రోజుల్లో రోజుల్లో డీ కోడింగ్ ప్రక్రియ పూర్తి చేసిన బోర్డు.. ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగారాష్ట్ర వ్యాప్తంగా 5,08,385 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలకు హాజరయ్యారు. మే నెలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈ ఏడాది తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను ముందుగానే నిర్వహించి, మూల్యాంకనం కూడా త్వరితగతిగానే పూర్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే ఇంటర్, టెన్త్ పరీక్షల ఫలితాలు వెలువరించిన సంగతి తెలిసిందే. ఇక తెలంగాణలోనూ ఇప్పటికే ఇంటర్మీడియట్ ఫలితాలు ప్రకటించిన విద్యాశాఖ మంగళవారం పదో తరగతి ఫలితాలను కూడా ప్రకటించనుంది.

# మోడీని గద్దెదించాలి



## మోడీతో ప్రజాస్వామ్యం ఖూని

## సీఎల్ పి మాజీ నేత జానారెడ్డి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నియంతృత్వ, హామీలు అమలు చేయని, అబద్ధాల మోడీని గద్దె దించాలని పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించి అధికారంలోకి తీసుకు రావాలని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎస్పీ కన్వెన్షన్ లో సిపిఎం నల్గొండ పార్లమెంట్ స్థాయి ముఖ్య కార్యకర్తల విస్తృత సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్నారని ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు అనే ఆయుధాన్ని సంధించాలని కోరారు. రాష్ట్రంలో పాలనకు వచ్చి వంద రోజులు







దాటక ముందే ప్రభుత్వం విఫలమయిందని కేసిఆర్, హరీష్ రావు తదితరులు విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని పది సంవత్సరాలలో ఇచ్చిన హామీలు మీరు అమలు చేశారా అని ప్రశ్నించారు. హామీలు అమలు చేయని బీఆర్ఎస్, బీజేపీలకు డిపాజిట్లు దక్కకుండా చేయాలన్నారు. కమ్యూనిస్టులతో తనకు అనుబంధం, ఆత్మీయత మరువలే నిదని, ఇండియా కూటమిలో భాగంగా రఘువీర్‌రెడ్డి పోటీ చేయడం హర్షనీయ మన్నారు. నల్లగొండ పార్లమెంట్ స్థానంలో ఒకప్పుడు కమ్యూనిస్టు పార్టీ యోధులు రావినారాయణరెడ్డి మెజారిటీ దేశ చరిత్రలో నిలిచిపోయిందని, మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో చరిత్ర పునరావృతమయ్యేందుకు కామ్రేడ్లు తమతో కలిసి కదం తొక్కాలన్నారు. జిల్లాలో ప్రజా సమస్యల పట్ల అవగాహన ఉందన్నారు. సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టులు పోటీ చేసిన ప్రతీసారి తాను కూడా కమ్యూనిస్టులకు సహకరించి 1981లో ఉభయ కమ్యూనిస్టు పార్టీలు 20సీట్లు కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ మతోన్మాద బీజేపీని ఓడించేం దుకు దేశ వ్యాప్తంగా లౌకిక శక్తులు ఏకమై పోరాటాలు చేస్తున్నామని, అందులో భాగంగానే తెలంగాణాలో 16 స్థానాల్లో కాంగ్రెస్‌కు బేషరతుగా మద్దతు ఇస్తున్నామన్నారు. కేంద్రంలో బిజెపిని గద్దె దించడమే లక్ష్యంగా కమ్యూనిస్టు పార్టీలు పనిచేస్తున్నాయన్నారు. దేశ సంపాదన కొల్లగొట్టి బడా బాబులకు అప్పజెప్పి మత విద్వేషాలు సృష్టించి రాజకీయంగా లబ్ధి పొందాలని మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. పదేళ్ల కాలంలో దేశం అప్పుల పాలయ్యిందన్నారు. దేశవ్యాప్తంగా మోడీకి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని, ఓటమి భయం పట్టుకుందని అందుకే మత విద్వేషాలు సృష్టించేలా ప్రచారం చేస్తున్నారన్నారు. దేశానికి పట్టిన మోడీ గ్రహణాన్ని వదిలించాలని పిలుపునిచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మీ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మహిళలకు రక్షణ ఉండాలంటే లౌకిక శక్తులను పార్లమెంటుకు పంపించాలన్నారు. మోడీ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఇంటింటికి తిరిగి వివరించి ప్రజల్లో చైతన్య తీసుకురావాలని కోరారు. రఘువీర్‌రెడ్డికి అత్యధిక మెజారిటీ సాధించేందుకు కమ్యూనిస్టులు కృషి చేయాలన్నారు. ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో ప్రధానంగా ఎస్ఎల్‌బీసీ, లిఫ్ట్ ఇరిగేషన్లను పూర్తి చేసి సాగు నీటితోపాటు తాగునీరు అందించేందుకు కృషి చేస్తానన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, కుందూరు జయవీర్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు కెశంకర్ నాయక్, సీపీఎం జిల్లా కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మల్లు నాగార్జునరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, డబ్బికార్ మల్లేష్, పాలడుగు నాగార్జున పాలడుగు ప్రభావతి, సయ్యద్ హాస%శీ%, కూనరెడ్డి నాగిరెడ్డి, వారి పల్లి శేఖర్ రావు నేమ్మది వెంకటేశ్వర్లు, పోలిశెట్టి యాదగిరి, నగరపు పాండు మధురమెట్ల వెంకటేశ్వరరావు మట్టపల్లి సైదులు, తోట గోపి, చెరుకు ఏకలక్ష్మీ, వీరేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.





Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

మీ బిడ్డను ఆశీర్వదించండి



వార్త 7లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

మంగళవారం, 30 ఏప్రిల్ 2024 పేజీలు : 8


# 9 మంది ఉపసంహరణ



**నల్గొండ లోక్ సభ స్థానం నుండి నామినేషన్లను ఉపసంహరించుకున్న 9 మంది అభ్యర్థులు**
**నల్గొండ లోక్‌సభ ఎన్నికల బరిలో 22 మంది అభ్యర్థులు**
**నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన వెల్లడి**

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

సోమవారం నాటి నామినేషన్ల ఉపసంహరణ అనంతరం నల్గొండ లోకసభ స్థానానికి 22 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి చాంబర్లో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మాణిక్ రావు సూర్యవంశీ తో కలిసి ఏర్పాటుచేసిన మీడియా ప్రతినిధులతో ఆమె మాట్లాడుతూ నల్గొండ లోక సభ స్థానానికి మొత్తం 31 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాగా, ఉపసంహరణ గడువైన సోమవారం 9 మంది అభ్యర్థులు వారి నామినేషన్లను ...మిగతా 2లో



## ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థికి ఎమ్మార్పీఎస్ టీఎస్ మద్దతు

వార్త 8లో



## విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకుల ప్రచారం

వార్త 8లో



## సూక్ష్మ పరిశీలకుల రాండమైజేషన్ పూర్తి

## కాంగ్రెస్ సేవాదళ్ కో ఇన్చార్జిగా ఉబ్బపల్లి ప్రమీల

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



నల్గొండ పార్లమెంటు ఎన్నికల కో ఇన్చార్జిగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఉబ్బపల్లి ప్రమీలకు సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ నియామక పత్ర అందజేసినట్లు ప్రమీల తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో నల్గొండ పార్లమెంటు అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డీ గెలుపునకు సేవాదళ్ తరఫున శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆమె అన్నారు. నా ఎన్నికకు సహకరించిన జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జానారెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, శంకర్ నాయక్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కి ఘన స్వాగతం




వార్త 2లో



## బిఆర్ఎస్‌ను వీడి బిజెపిలో చేరిన పలువురు

వార్త 8లో

# 9 మంది ఉపసంహరణ

(మొదటి పేజీ తరువాయి)

ఉపసంహరించుకున్నారని, దీంతో 22 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థులందరికీ ఎన్నికల నిబంధనల ప్రకారం గుర్తులు సైతం కేటాయించినట్లు తెలిపారు.నల్గొండ లోకసభ నియోజకవర్గం పరిధిలో మొత్తం 17 లక్షల 25,465 మంది ఓటర్లు ఉండగా, అందులో ఎనిమిది లక్షల 80,453 మంది మహిళా ఓటర్లు ,ఎనిమిది లక్షల44,843 మంది పురుష ఓటర్లు ఉన్నారని ,7739 మంది సర్వీస్ ఓటర్లు, 18 నుండి 19 సంవత్సరాల మధ్య వయసు ఉన్న, మొదటిసారి ఓటు హక్కు వచ్చినవారు 61143 మంది, 85 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్ ఓటర్లు 9592 మంది, దివ్యంగ ఓటర్లు 33,890 మంది నమోదయ్యారని ఆమె వెల్లడించారు. ఓటర్లలో ప్రత్యేకించి నూతనంగా ఓటు హక్కు నమోదు చేసుకున్న వారిని చేతన్యం చేసేందుకుగాను జిల్లా వ్యాప్తంగా 5 కే రన్లు, 2 కే రన్లతో పాటు, ఈవీఎం ల పై ఓటరు అవగాహనకై కటౌట్లు ,హోర్డింగ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, మొదటిసారి ఓటు హక్కు పొందిన వారందరూ స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి వారి ఓటును సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.85 సంవత్సరాలు పైబడిన వారికి, అలాగే దివ్యంగ ఓటర్లకు మే 3 వ తేదీ నుండి హోమ్ వోటింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని, ఇందుకుగాను ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు, ఒక్కో బృందానికి సూక్ష్మ పరిశీలకులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు .ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులందరికీ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నామని, వీరందరూ నల్గొండ లోకసభ పరిధిలో ఏర్పాటు చేసే 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలని కోరారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలన్ని సంబంధిత అసెంబ్లీ నియోజక వర్గాలకు పంపించడం జరిగిందని, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో రాండమైజేషన్ తర్వాత పోలింగ్ కేంద్రాలకు పంపించనున్నట్లు తెలిపారు.పోటీలో ఉన్న అభ్యర్థులందరూ కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఎన్నికల ప్రవర్తన నియమాలని తప్పకుండా పాటించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి సక్రమ అమలుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 5 కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియాలో ప్రచారం కోసం అభ్యర్థులు ఎం సి ఎం సి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, ఎవరైనా అనుమతి లేకుండా ప్రచారం నిర్వహించినట్లయితే ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కింద చర్య తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా ఎలాంటి అనుమతి లేకుండా ప్రభుత్వ స్థలాలు ఆస్తులపై ప్రచారం నిర్వహించకూడదని, ప్రైవేటు వ్యక్తుల ఇండ్లపై ప్రచారం చేసినప్పటికీ సంబంధిత యజమాని అనుమతి తీసుకోవాలని తెలియజేశారు. వాహనాలు, ఇతర అనుమతులకు కలెక్టర్ కార్యాలయంలో సువిధ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, 24 గంటలు పనిచేసే విధంగా ఇక్కడ అనుమతులు ఇవ్వడం జరుగుతుందని, ఆన్లైన్ లొనే కాకుండా ఆఫ్ లైన్ ద్వారా సైతం అనుమతులు తీసుకోవచ్చని, పార్లమెంటు నియోజకవర్గం మొత్తానికి రిటర్నింగ్ అధికారి ద్వారా, సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గం వరకైతే ఆయా ఏఆర్ఓ ల ద్వారా అనుమతులు



తీసుకోవాలని చెప్పారు. ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులకై సమాచారానికై జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని 1950 హెల్ప్ లైన్ సైతం ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో స్వేచ్ఛగా శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని,ఈ నెల 25 వ తేదీ నుండి ఓటర్ చీటీలను సైతం పంపిణీ చేయడం మొదలుపెట్టామని, వేసవిలో అత్యధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని ,ప్రత్యేకించి ఒక మెడికల్ కిట్టును ఏర్పాటు చేసి అందులో ప్రత్యేకంగా ఓ ఆర్ఎస్ పాకెట్లు, మందులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు .అన్ని పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, లైట్లు, ఫ్యాన్ వంటివి ఏర్పాటు చేశామని అందువల్ల జిల్లాలోని ఓటర్లందరూ పెద్ద ఎత్తున మే 13 వ తేదీ నిర్వహించే లోకసభ ఎన్నికల పోలింగ్ లో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. నల్గొండ పార్లమెంటుకు నిర్వహించే ఎన్నికలను పరిశీలించేందుకుగాను కేంద్ర ఎన్నికల సంఘం జిల్లాకు సీనియర్ ఐఏఎస్ అధికారి మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశిని సాధారణ పరిశీలకులుగా నియమించిందని, అన్ని పార్టీల అభ్యర్థులు అలాగే జిల్లా ప్రజలు ఎన్నికలకు సంబంధించి ఏవైనా ప్రత్యేకించి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనకు సంబంధించి వీరి అధికారిక ఫోన్ నెంబర్ 7337046757 కు ఫోన్ చేసి తెలియజేయవచ్చునితెలిపారు. జిల్లా ఎస్పీ చందన దీప్తి మాట్లాడుతూ లోక సభ ఎన్నికల ప్రవర్తనా నియమాలు అమలలో భాగంగా ఇదివరకే నగదు, మద్యం ,ఇతర విలువైన ఆభరణాలు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికలకు కేవలం రెండు వారాలు మాత్రమే మిగిలి ఉన్నందున మరింత జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. 50 వేలకు మించి నగదు వెల్లెవారు సరైన విధంగా ఆధారాలతో సహా వెళ్లినట్లయితే ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడం జరుగుతుందని, అక్రమంగా తీసుకువెళ్లే నగదు బంగారు మద్యం తదితర వాటిని విడుదల చేసే విషయంలో తక్షణమే స్పందిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ మీడియా ప్రతినిధుల సమావేశానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, నల్గొండ లోకసభ ఎన్నికల డిప్యూటీ రిటర్నింగ్ అధికారి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ తదితరులు హాజరయ్యారు.

# సూక్ష్మ పరిశీలకుల రాండమైజేషన్ పూర్తి

## అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా విధుల కేటాయింపు

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

లోక సభ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు, సీనియర్ ఐఏఎస్ అధికారి మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి సమక్షంలో లోక సభ ఎన్నికల సూక్ష్మ పరిశీలకుల రాండమైజేషన్ కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన గదిలో నిర్వహించడం జరిగింది.సూక్ష్మ పరిశీలకుల రెండవ విడత నిర్వహించిన రాండమైజేషన్ కార్యక్రమంలో మొత్తం 329 మంది కి 20 శాతం రిజర్వ్ తో కలుపుకొని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా విధులను కేటాయిస్తూ చేయటం జరిగింది. రెండో విడత రాండమైజేషన్ నిర్వహించిన సూక్ష్మ పరిశీలకు మే 3 వ తేదీన ఉదయాదిత్య భవన్లో మధ్యాహ్నం 3 గంటలకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన తెలిపారు.ఈ రాండమైజేషన్ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశీ తో పాటు ,జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, రెవెన్యూ అధనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి గణపతి రావు ,జిల్లా విద్యాశాఖ అధికారి ట్రైనింగ్ నోడల్ అధికారి బిక్షపతి, డి ఆర్ డి ఓ, మ్యాన్ పవర్ నోడల్ అధికారి నాగిరెడ్డి, ఎల్ డి ఎం శ్రామిక్ తదితరులు హాజరయ్యారు.



# బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కి ఘన స్వాగతం




**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మంలో బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు వేలాది మందితో కలిసి అపూర్వ స్వాగతం పలికారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా బస్సు యాత్ర 6వ రోజు సోమవారం రాత్రి





ఖమ్మం నగరానికి చేరుకున్న సందర్భంగా ఎంపి అభ్యర్ధి నామా నాగేశ్వరరావు రాజ్యసభ ఎంపీ రవిచంద్ర నాయకత్వాన మహానేత కేసీఆర్ కి గులాబీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి.ఎంపీ వద్దిరాజు ఖమ్మం లోకసభ నియోజకవర్గం అభ్యర్థి నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఎమ్మెల్సీలు తాతా మధు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,బానోతు మదన్ లాల్ కందాళ ఉపేందర్ రెడ్డి మెచ్చా నాగేశ్వరరావులతో కలిసి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఆత్మీయ స్వాగతం పలికారు.కేసీఆర్ బస్సు యాత్ర మయూరి సెంటర్ వద్దకు చేరుకోగానే వేలాది మంది కార్యకర్తలు అభిమానులు యువత కేరింతలు కొడుతూ నెత్తిపై బోనాలు పెట్టుకున్న మహిళలు కోలాట బృందాలు పాడుతూ నృత్యాలు చేస్తూ పటాకులు కాల్చుతూ ఘన స్వాగతం చెప్పారు.ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ"," వర్థిల్లాలి వర్థిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి", "జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్ జిందాబాద్" అనే నినాదాలతో ఖమ్మం పురవీధులు దద్దరిల్లాయి.యువత పెద్ద ఎత్తున హోర్డింగులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి గులాబీ తోరణాలు కట్టి జెండాలు చేతబట్టి తెలంగాణ రథసారథి కేసీఆర్ కి ఘనంగా స్వాగతం చెప్పారు.అలాగే తెలంగాణ అభివృద్ధి ప్రధాత కేసీఆర్ ని దగ్గర నుంచి చూసేందుకు గాను గులాబీ శ్రేణులు మహిళలు విద్యార్థులు స్థానికులు రోడ్లలో బారులుతీరారు.రోడ్లపై గుమిగూడిన వారికి కేసీఆర్ ముకుళిత హస్తాలతో నమస్కరిస్తూ విజయ సంకేతం చూపుతూ ముందుకు సాగారు.



# రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న నల్లగుట్ట శివ లింగం

## బ్రహ్మసూత్ర శివలింగం దర్శించుకొని పులకించి పోతున్న భక్తులు





**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం సర్వారం గ్రామ శివారులో ఎస్ ఈ పి యల్ స్టోన్ క్రషర్ కు వెళ్లే దారిలో నల్లగుట్ట పైన ఉన్న శివలింగాన్ని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు. మార్చి 8 వ తారీకు శివరాత్రి రోజున బ్రహ్మసూత్రంతో బ్రహ్మసూత్రంతో శివలింగం బయటపడడం జరిగింది. ఈ శివలింగాన్ని దర్శించుకోవడానికి సర్వారం, లక్ష్మీపురం, అబిరెడ్డిగూడెం, కేతవారిగూడెం గ్రామాలతో పాటు గరిడేపల్లి, హుజూర్నగర్, మిర్యాలగూడ కోదాడ, సూర్యాపేట, నల్గొండ, ఖమ్మం నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు. ప్రతిరోజు సుమారు 50 నుండి 100 మంది భక్తులు దర్శించుకోవడం జరుగుతుంది. ఇక సోమవారం వచ్చినదంటే 300 నుండి 500 మంది భక్తులు ఈ శివలింగ దర్శనం చేసుకుంటున్నారు. గ్రామస్తులు భక్తుల సహకారంతో నల్లగుట్ట కింది భాగంలో బోరు వేసి మోటార్ బిగించడం జరిగింది. అదే విధంగా శివలింగం బయటపడ్డ పై భాగంలో రేకుల షెడ్డు నిర్మించి చుట్టూ జాలి ఏర్పాటు చేయడం జరిగింది. వేసవి తాపానికి భక్తులు ఇబ్బంది పడకుండా చలువ పందిళ్లు కూడా నేర్పించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. రెవెన్యూ, మైనింగ్ అధికారులు ప్రభుత్వ భూమి అయినటువంటి నల్లగుట్టపై ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయిస్తే ఆలయ నిర్మాణ కార్యక్రమాలను త్వరతగతిన చేపడుతామని భక్తులు,గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# చేర్యాలను డివిజన్ తో పాటు నియోజకవర్గం చేస్తాం

## -ఆశీర్వదించి ఎంపీగా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

## -కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ రెడ్డి

**చేర్యాల,ఏప్రిల్ 29 అక్షిత ప్రతినిధి:**

భువనగిరి పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా చేర్యాల పట్టణంలో జనగామ డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరు ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం భువనగిరి కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి చామల్ల కిరణ్ కుమార్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే, భువనగిరి పార్లమెంటు ఎన్నికల ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తో కలిసి అంబేద్కర్ చౌరస్తా కార్నర్ మీటింగ్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చామల కిరణ్ మాట్లాడుతూ గత పదేళ్ల పరిపాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం జనగామ నియోజకవర్గంలో చేసింది ఏమీ లేదని,కనీసం చేర్యాలను రెవిన్యూ డివిజన్ కూడా చేయలేదని గుర్తు చేశారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే 10 రోజుల్లో రెవెన్యూ డివిజన్ చేస్తానన్న పల్ల ఎక్కడికి పోయిండు అని ప్రశ్నించారు? కొమురవెల్లి మల్లన్న ఆశీస్సులతో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నాయకత్వంలో నన్ను ఆశీర్వదించి భువనగిరి ఎంపీగా గెలిపిస్తే చేర్యాలను రెవెన్యూ డివిజన్ తో పాటు నియోజకవర్గంగా చేస్తామని అన్నారు. అనంతరం రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆనాడు 2009లో చేర్యాల ప్రాంత ప్రజలందరూ నన్ను ఆశీర్వదించి భువనగిరి ఎంపీగా అధిక మెజార్టీతో గెలిపించారని గుర్తు చేశారు. ఇంతటి ఎండల్లో కూడా వేలాది మంది కదిలి వచ్చి మాకు ఘన స్వాగతం పలికినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం హరీష్ రావుకు అర్హత లేదని మండిపడ్డారు. మీ ప్రభుత్వాయంలో తపస్పల్లి రిజర్వాయర్ నుండి నీళ్లు మళ్లింపు విషయంలో ఉన్న ప్రేమ, నీవు మంత్రి పదవిలో ఉండి కూడా చేర్యాలను డివిజన్ చేయలేక పోయినావు అంటే చేర్యాల పై ఉన్న ప్రేమ ఎంత ఉందో ప్రజలకు తెలిసిందని అన్నారు. పదేళ్లు



అధికారంలో ఉండి ఏం చేయలేని బి ఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రగల్బాల్ పలుకుతున్నారని మండిపడ్డారు. మతోన్మాద బిజెపికి ఓటు వేసిన ఫలితం లేదని అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు 15వ తేదీ లోపు అవుతుందని ప్రజలకు తెలిపారు. రాష్ట్రంలో మన కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉన్నది కనుక పార్లమెంటు ఎన్నికల్లో ముఖ్యమంత్రి శిష్యుడు,నా తోటి మిత్రుడు భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఆశీర్వదించి చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. చేర్యాలను రెవిన్యూ డివిజన్ గా చేస్తామని,అలాగే 2026 లో డి లిమినేషన్ ప్రకారం నియోజకవర్గం కూడా అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ, నాగపురి రాజలింగం గౌడ్, మద్దూరు జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, చేర్యాల మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవిలు, నాగపురి కిరణ్ గౌడ్, డాక్టర్ పరమేశ్వర్ , ఆగం రెడ్డి, ఆడెపు చంద్రయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు, మరియు ఆయా గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, చేర్యాల మద్దూరు కొమురవెల్లి దుల్మిట్ట మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సందేశ్‌ఖాలీ ఆగడాలపై దర్యాప్తు

## సీబీఐ దర్యాప్తుపై స్టే కోరిన మమత ప్రభుత్వం

## వ్యక్తుల ప్రయోజనాల కోసం కోర్టులను ఆశ్రయిస్తారా

## తీవ్రంగా మందలించిన సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి:**

సందేశ్‌ఖాలీ ఆగడాలపై దర్యాప్తు విషయంలో పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు మందలించింది. వ్యక్తుల ప్రయోజనాలు కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానాన్ని ఎలా ఆశ్రయిస్తుందని ప్రశ్నించింది. సందేశ్‌ఖాలీ అంశంలో సీబీఐ దర్యాప్తుపై స్టే ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ బీఆర్ గవయ్, జస్టిస్ సందీప్‌మెహతా నేతృత్వంలోని బెంచ్ విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. దీనిపై పశ్చిమబెంగాల్ తరపున హాజరైన న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. 'ఈ కేసు విచారణ సందర్భంగా హైకోర్టు కొన్ని వ్యాఖ్యలు చేసింది. ఇవి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉండటంతో స్పందించాం. నాడు హైకోర్టు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర ప్రభుత్వ వ్యవస్థ నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేవిగా ఉన్నాయి. ఎటువంటి మార్గదర్శకాలు జారీ చేయకుండానే సీబీఐ దర్యాప్తునకు సహకరించాలని పేర్కొంది' అని తెలిపారు. దీనిపై సుప్రీం స్పందిస్తూ.. హైకోర్టు వ్యాఖ్యలతో బాధపడితే రికార్డుల నుంచి ఆ వ్యాఖ్యలను తొలగించాలని కోరవచ్చని న్యాయస్థానం సూచించింది. అనంతరం వేసవి సెలవుల తర్వాత వాదనలు వింటామని పేర్కొంది. ప్రస్తుతం సందేశ్‌ఖాలీలో ఈడీపై దాడి కేసును సీబీఐ దర్యాప్తు చేస్తోంది. అదే సమయంలో అక్రమంగా వ్యవసాయ భూములను ఆక్రమించుకొని చేపల చెరువులుగా మారుస్తుండటం, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడిన ఘటనలపై కూడా విచారణ చేస్తోంది. రేషన్ బియ్యం కుంభకోణం' కేసులో నిందితుడిగా ఉన్న షాజహాన్ షేక్ ఇంట్లో తనిఖీల కోసం వెళ్లిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బృందంపై ఆయన అనుచరులు జనవరి 5న దాడి చేసిన విషయం తెలిసిందే. నాటినుంచి షాజహాన్ కనిపించకుండా పోయారు. ఆయన్ని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సందేశ్‌ఖాలీ ప్రాంత ప్రజలు హింసాత్మక నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలో షాజహాన్‌పై అత్యాచార ఆరోపణలు చేస్తూ స్థానిక మహిళలు చేసిన ఆందోళన దుమారం రేపింది. తీవ్ర వివాదాస్పదంగా మారిన ఈ కేసును హైకోర్టు తీవ్రంగా పరిగణించడంతో చివరకు ఫిబ్రవరి 29న షాజహాన్ ను పోలీసులు అరెస్టు చేశారు.



# అభ్యర్థుల ఖర్చులపై అప్రమత్తంగా ఉండాలి

## వ్యయ పరిశీలకులు కళ్యాణ్ కుమార్ దాస్

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

పార్లమెంటు ఎన్నికల నిర్వహణలో భాగంగా అభ్యర్థులు చేసే ఖర్చులను జాగ్రత్తగా నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా జిల్లాకు నియమించబడిన వ్యయ పరిశీలకులు కళ్యాణ్ కుమార్ దాస్ అన్నారు. సోమవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఎదురుగా ఉన్న రోడ్లు, భవనాల అతిథి గృహంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారునల్గొండ పార్లమెంటు స్థానంలో ఎన్నికల ఖర్చు, వ్యయానికి సంబంధించిన విషయాలపై సమీక్షించారు. ఇప్పటివరకు ఆయా పార్టీలు ఖర్చు చేసిన విషయాలు,ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా, సోషల్ మీడియాలో వస్తున్న ప్రకటనల ఖర్చు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థుల ఖర్చుల విషయంలో ఏరోజు కారోజు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నామినేషన్ కు ముందు అభ్యర్థులు, పార్టీలు చేసిన ఖర్చు వివరాలను ఎప్పటికప్పుడు సంబంధిత ఖాతాలో పొందుపరిచామని, నామినేషన్ తర్వాత అభ్యర్థి ఖాతాలో ఆ ఖర్చు వివరాలు నమోదు చేయడం జరుగుతుందని నోడల్ అధికారులు వివరించారు. ఈ సమావేశంలో ఎక్స్పెండిచర్ నోడల్ ఆఫీసర్ కిరణ్ కుమార్, జిల్లా ఆడిట్ ఆఫీసర్ జి. శ్రీనివాస్, ఎక్సైజ్ నోడల్ ఆఫీసర్ సతీష్, మీడియా నోడల్ అధికారి జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ కోటేశ్వరరావు, పాల్గొన్నారు.



# మట్టిలో మాణిక్యం డాక్టర్ నరసింహ స్వామి లక్క

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మారుమూల ప్రాంతంలో పుట్టి పెరిగి ఔషధ రంగంలో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించి నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు డాక్టర్ నరసింహస్వామి లక్క. డాక్టర్ నరసింహ స్వామి లక్క తన స్వస్థలం నుండి విదేశాలకు (చైనా మరియు అమెరికా) వెళ్లి ఔషధ రంగంలో యువ పరిశోధకుడిగా పని చేస్తున్న మొదటి వ్యక్తి. ఇతను తెలంగాణ రాష్ట్రం, వరంగల్ పట్టణ శివారు ప్రాంతంలో ఉన్న బొడ్డు చింతలపల్లి అనే చిన్న గ్రామంలో జన్మించారు. ఇతను బిట్స్ పిలానిలో కెమిస్ట్రీ విభాగంలో మాస్టర్స్ డిగ్రీని (ఎమ్మెస్సీ) మరియు విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో డాక్టరేట్ డిగ్రీని (పీహెచ్డీ) అభ్యసించాడు. డాక్టర్ నరసింహ ప్రస్తుతం అమెరికాలో ఆప్తా ఫార్మా - న్యూజెర్సీ అనే దిగ్గజ ఔషధ కంపెనీలోని విశ్లేషణాత్మక పరిశోధన (ఆర్ అండ్ డి) విభాగంలో యువశాస్త్రవేత్తగా పనిచేస్తున్నారు. ఇతను జి సి, హెచ్ పి ఎల్ సి, యు పి ఎల్ సి, ఐసిపి- ఓఈఎస్, ఐసిపి-ఎమ్మెస్, మరియు ఎల్ సి-ఎమ్మెస్/ఎమ్మెస్ సాంకేతికతలను ఉపయోగించి ఆధునిక విశ్లేషణ పద్ధతులను అభివృద్ధి చెయ్యడం మరియు ఔషధాలలో తెలియని మలినాలను వేరు చేసి వర్గీకరించడంలో మంచి అనుభవాన్ని కలిగి ఉన్నాడు. ఇతను మన దేశంలోని డా. రెడ్డీస్, సనోఫీ మరియు వివిమెడ్ గ్రూప్, మరియు చైనా దేశంలో నోవాస్ట్ లాబొరేటరీస్, సినోథెరపీటిక్స్ అలాగే అమెరికా దేశంలో ఇన్వాహెల్త్ అనే ఔషధ కంపెనీలలో పరిశోధన విభాగంలో పనిచేశారు. ఈయన విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో (వడ్లమూడి, గుంటూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్) ప్రొఫెసర్ చంద్రశేఖర్ కుప్పన్ పర్యవేక్షణలో పరిశోధన చేసి "ఇంప్యూరిటీ ప్రొఫైలింగ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ మెడిసిన్" అనే పరిశోధన గ్రంథముపై డాక్టరేట్ పట్టాను (పీహెచ్డీ) అందుకున్నారు. ఇతను క్యాన్సర్ వ్యతిరేక ఔషధాల నుండి రెండు తెలియని మలినాలను వేరుచేసి వర్గీకరించారు. గత సంవత్సరం, ఎల్సెవియర్ జర్నల్‌లో కొత్తగా గుర్తించబడిన కర్బన సమ్మేళనం యొక్క మాలిక్యులర్ డాకింగ్ మరియు ఇన్-విట్రో బయోలాజికల్ యాక్టివిటీ మరియు క్యాన్సర్ వ్యతిరేక చికిత్సకు ఉపయోగించడం కోసం దాని ఔషధ లక్షణాలపై కీలక పరిశోధనా పత్రాన్ని ప్రచురించారు. ఇతను భారతీయ మరియు అంతర్జాతీయ జర్నల్స్‌లో 25 పరిశోధనా పత్రాలను మరియు లిక్విడ్ క్రోమాటోగ్రఫీపై ఒక పుస్తక అధ్యాయాన్ని వ్రాసి ప్రచురించారు. ఈయన ది రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ, అమెరికన్ కెమికల్ సొసైటీ లలో సభ్యులుగా, ది ఇండియన్ కెమికల్ సొసైటీలో జీవితకాల పరిశోధక సభ్యులుగా, అలాగే ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ ఫార్మసీ అండ్ కెమిస్ట్రీలో సంపాదకీయ సభ్యులుగా కూడ పని చేస్తున్నారు. ఇతను ఎల్సెవియర్ జర్నల్స్ మరియు 12 ఇతర జాతీయ మరియు అంతర్జాతీయ జర్నల్‌లకు సమీక్షకులుగా కూడ పని చేస్తున్నారు.






# ఓట్ల కోసమే బిజెపి ఎస్సీ వర్గీకరణ డ్రామా

## -మాదిగలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నారు

## -కాంగ్రెస్ నేత డాక్టర్ కోటా రాంబాబు

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లాలో మాదిగలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నారని ఖమ్మం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కంచుకోట అని మాదిగలు మరోసారి నిరూపించాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు డాక్టర్ కోటా రాంబాబు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కోటా రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక దళిత ఓట్లు కలిగిన మాదిగ సామాజిక వర్గాన్ని మోసం చేసేందుకు బిజెపి కాంగ్రెస్ పై విషప్రచారం చేస్తోందని విమర్శించారు. బిజెపిలో ఏనాడు దళితులకు ప్రాధాన్యత నివ్వలేదని రాష్ట్రపతులను సైతం దేవాలయాల గేటు కూడా తాకనివ్వని దారుణమైన చరిత్ర బిజెపిదని విమర్శించారు. బిజెపి నర నరాల్లో దళిత వ్యతిరేక భావజాలం ఉంటుందని అన్నారు. మహనీయులు త్యాగాలకనుగుణంగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మారుస్తాం రిజర్వేషన్లను తొలగిస్తామంటున్న బిజెపికి ఈ ఎన్నికల్లో దళితులు మాదిగ ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి ఆర్థిక భారాలను మోపినటువంటి బిజెపిని ఓడించాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు దళిత సామాజిక వర్గానికి ఉపయోగపడేలా ఉన్నాయని అన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసీ రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మను మోసం చేసిన కేసీఆర్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. లౌకిక వాదాన్ని మరచి మతపరమైన గొడవలకు దారితీసే బిజెపిని ఓడించి రాహుల్ గాంధీ నీ ప్రధానమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఖమ్మం జిల్లా కంచుకోట అని గుర్తించి జిల్లాలో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చి గౌరవించిందన్నారు. వున్న ఏడు నియోజకవర్గాలు కాంగ్రెస్, కాంగ్రెస్ మిత్ర పక్షమైన సీపీఐ పార్టీ ఎమ్మెల్యేలుగా వున్నారని రాబోయే ఎన్నికల్లో మన పార్లమెంటు అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ ఎస్సీ సెల్ కన్వీనర్ బొందయ్య ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు కొక్కిరేణి ఎంపీటీసీ గుగ్గిళ్ల అంబేద్కర్ బొబ్బిల్లపాటి బాబురావు సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ మధిర మాజీ ఎంపీపీ యర్రగుంట లక్ష్మి రమేష్ టియంహెచ్ డి ఖమ్మం జిల్లా అధ్యక్షులు దుపెల్లి శ్రీను మాదిగ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దేవరకొండ కిరణ్ మాదిగ సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కనకపుడి వీరస్వామి మాదిగ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు గురవయ్య మాదిగ వైరా నియోజకవర్గ ఇన్చార్జి నంద్రు వెంకన్న మాదిగ మధిర నియోజవర్గ ఇన్చార్జి బొడ్డు వెంకయ్య మాదిగ ఖమ్మం నగర కన్వీనర్ కుక్కల కృష్ణ మాదిగ రూరల్ మండలం అధ్యక్షుడు జంగం వెంకయ్య మాదిగ కూసుమంచి మండలం అధ్యక్షులు చిన్న భద్రయ్య మాదిగ యూత్ కాంగ్రెస్ నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ మేకల రమేష్ రత్నబాబు ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# నగరంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా పక్కడ్బందీ చర్యలు చేపట్టాలి: ఉమ్మడి వరంగల్ జిల్లా తాగునీటి సరఫరా పర్యవేక్షణ ప్రత్యేకాధికారి డాక్టర్ బి.గోపి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

గ్రేటర్ వరంగల్ నగరంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పక్కడ్బందీ చర్యలు తీసుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా తాగునీటి సరఫరా పర్యవేక్షణ ప్రత్యేకాధికారి డాక్టర్ బి. గోపి అధికారులను ఆదేశించారు.సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో నగరంలో తాగునీటి సరఫరా పై హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే లతో కలిసి జీడబ్ల్యూ ఎంసీ, పబ్లిక్ హెల్త్, వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా త్రినగరిలో ప్రతి రోజు ఎంత ఎం ఎల్ డి నీటి సరఫరా చేస్తున్నారు, తాగునీటి సమస్యలు ఏ యే ప్రాంతాల్లో ప్రధానం గా ఉన్నాయి, నగరంలో ఎన్ని వాటర్ ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నారనే వివరాలను డాక్టర్ గోపి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా ప్రత్యేకాధికారి మాట్లాడుతూ వేసవి కాలంలో నీటి వినియోగం పెరిగి త్రాగునీటి వనరులు (భూగర్భ జలాలు)తరిగిపోతున్నాయని, ఇలాంటి సమయంలో నీటి ఎద్దడి తలెత్తకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిడబ్ల్యూ ఎంసీ పరిధిలోని 66 డివిజన్లకు అవసరమైన త్రాగునీటి వనరులు అందుబాటులో ఉన్నాయని, అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి త్రాగునీటి సమస్య రాకుండా చూడాన్నారు. ప్రస్తుతం రోజు 210 ఎం ఎల్ డి నీటి సరఫరా చేస్తున్నారని, దీనికి అదనం గా మరో 40 ఎం ఎల్ డి త్రాగు నీటిని సరఫరా చేయాలన్నారు. వేసవి పూర్తయ్యేవరకు అధికారులు, సిబ్బందికి ఎలాంటి సెలవులు మంజూరు చేయబడవని ,అప్రమత్తంగా ఉంటూ త్రాగునీటి సరఫరాకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలన్నారు. తాగునీటి సరఫరా క్రమం లో ఎట్టి పరిస్థితుల్లో లీకేజీలు లేకుండా చూసుకోవాలని, ఇక వేళా ఏదైనా సమస్య ఉత్పన్నం ఐతే గంటల వ్యవధిలోనే మరమ్మతులు చేసి నీటిని పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నగర పరిధి లోని సమస్యాత్మక ప్రాంతాల పైన ప్రత్యేక దృష్టి సారించి అదనంగా నీరు అందించాలన్నారు. తాగునీటి సరఫరా రోజువారి నివేదిక కమిషనర్ కు సమర్పించాలన్నారు. నీటి సరఫరా లో సమస్యల పరిష్కారానికి స్వయం సహాయక బృందం సభ్యులు(ఎస్ హెచ్ జీ)/ రెసిడెంట్ వెల్ఫేర్ సంఘాల సహకారాన్ని తీసుకోవాలన్నారు.హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ తాగునీటి సరఫరా కు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యాత ఇస్తున్నదని. తాగు నీటి సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ ప్రతి రోజు పరిష్కరానికి చర్యలు చేపట్టాలని అన్నారు. హైదరాబాద్ తరవాత వరంగల్ నగరంమే పెద్దదని ఆ స్థాయిలో తాగునీటి సరఫరా జరగాలన్నారు. తాగునీటికి సంబంధించిన ఏ చిన్న సమస్య తలెత్తినా ఆ సమస్యను వెంటనే పరిష్కరించేవిధంగా అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా స్థాయి అధికారులను వార్డుల ప్రత్యేక అధికారులుగా నియమించామని, ప్రతిరోజు డివిజన్లకు క్షేత్ర స్థాయిలో పర్యటించి చివరి ఇంటి వరకు తాగునీరు చేరే విధంగా పర్యవేక్షించాలన్నారు. ఈ రెండు నెలల్లో ప్రణాళిక ప్రకారం నీటి సరఫరా జరగాలన్నారు. గ్రేటర్ కమిషనర్ మాట్లాడుతూధర్మసాగర్ రిజర్వాయర్ నుండి నాలుగు ఫిల్టర్ బెడ్ల ద్వారా వరంగల్ మహానగరంలోని 66 డివిజన్లకు తాగునీటి సరఫరా జరుగుతుందన్నారు. ఏజెన్సీ ద్వారా ఎప్పటికప్పుడు లీకేజీలు,మరమ్మతు పనుల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిడబ్ల్యూ ఎంసీ లో ఉన్న 24 వాటర్ ట్యాంకర్లకు తోడుగా వేసవి లో మరో 25 అదనపు వాటర్ ట్యాంకర్ల ద్వారా ప్రత్యామ్నాయంగా నగరంలో తాగునీటి సరఫరాను నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.



రూపొందించిన సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రకారం గా తాగునీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. జిడబ్ల్యూ ఎంసీ లో నీటి సంబంధ సమస్యల సత్వర పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఫిర్యాదులు పరిష్కరిస్తున్నామని, దీనికితోడుగా కాల్ సెంటర్ ఏర్పాటు చేసి స్వయంగా అధికారులు సమస్యాత్మక ప్రాంతాల ప్రజలకు ఫోన్ చేసి నీటి సరఫరా స్థితి గతులపై వారి నుండి ఫీడ్ బ్యాక్ తీసుకొని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకొంటున్నామని అన్నారు. నగరం లో గుర్తించిన సమస్యాత్మక ప్రాంతాలలో ఇబ్బంది కలుగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా నీటి సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ప్రతి డివిజన్ లో ఏఈ క్షేత్ర స్థాయి అధికారితో ప్రతిరోజు పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు లీకేజీల అరికట్టడం, మరమ్మతులు చేయడం జరుగుతున్నదని కమీషనర్ తెలిపారు. అనంతరం ప్రత్యేక అధికారి నగర పరిధి లోని కే యు సి ఫిల్టర్ బెడ్ ను క్షేత్ర స్థాయి లో పరిశీలించి నీటి సరఫరా నిర్వహణ తీరు ను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఇట్టి సమీక్ష లో బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, పబ్లిక్ హెల్త్ ఈఈ రాజ్ కుమార్, ఈ ఈ లు రాజయ్య, బి ఎల్ శ్రీనివాస్, శ్రీనివాస్రావు, ప్రత్యేక అధికారులు, డీఈ లు, ఏ ఈ లు, లైన్ మెన్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలను ఇబ్బందులు పెడితే చట్టపరమైన చర్యలు.- ఎన్నికల వేల తగాదాలు పెట్టుకోవద్దు.

**జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 8 పిర్యాదు వచ్చినాయి, వివిధ సమస్యల పై బాధితుల నుండి వచ్చిన అర్జిలను , జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజావాణి లో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదుల పై ఆయా పోలీసు స్టేషన్ ల అధికారులతో మాట్లాడుతూ పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. పౌరులు చట్టానికి లోబడి నడుచుకోవాలి, చట్టఉల్లంగణ చర్యలకు పాల్పడిన, ప్రజలను ఇబ్బందులకు గురి చేసిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవ్వరూ కూడా గొడవలు పెట్టుకోవద్దు, గ్రామాల్లో అసత్య సమాచారం ప్రచారం చేయవద్దు, సోషల్ మీడియా నందు అనుచిత వాక్యలు చేయవద్దు అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో అడిషనల్ నాగేశ్వర రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బూర గెలుపు నల్లేరు మీద నడక

**నాంపల్లి, అక్షర న్యూస్:**

మండలంలోని పెద్దాపురం గ్రామంలో ఉపాధి హామీ పని వద్ద భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్బంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఏరెడ్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దేశంలో మళ్ళీ బిజెపి ప్రభుత్వం వస్తుందని మోడీ గెలుపు మీద ప్రజల అభివృద్ధికి దోహదంతో పాటు వారు ఉజ్వలమైన భవిష్యత్తుకు మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పేదలకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని అవినీతి కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలను నమ్మవద్దని ప్రజల ఆశీర్వాదంతో దేశంలో మళ్ళీ ముచ్చటగా మూడోసారి మోడీ ప్రధానమంత్రి కాబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు.ఉపాధి హామీ పని వల్ల పేదలకు ఉపాధి లభిస్తుంది అన్నారు.బూర నర్సయ్య గౌడ్ కి మద్దతుగా మహిళలు యువకులు మేధావులు విద్యావంతులు వృద్దులు బీసీ బిడ్డకు ప్రతి ఒక్కరు. ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా,చిరుమామిళ్ల గిరిబాబు,దుదిమెట్ల సత్యం, ప్రధానకార్యదర్శి మంటిపల్లి శ్రీశైలం,చల్లమల కాంతారెడ్డి, యువమోర్చ అధ్యక్షులు నాంపల్లి సతీష్,కూరాకుల శంకర్, పోలేని ప్రశాంత్, కమిశెట్టి శ్రీనివాస్, లింగస్వామి, చిర్ర కృష్ణ, సాయిలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మేడే వేడుకల్లో అంబేద్కర్ ఫోటోను పెట్టాలి

## -జాతీయ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బి సత్యనారాయణ

**చేర్యాల,ఏప్రిల్ 29 అక్షిత ప్రతినిధి:**



మన దేశంలో కార్మికులకు హక్కులు కల్పించింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నని ఆయన లేకుంటే ఈ దేశంలో కార్మిక చట్టాలే లేవని కనుక మేడే సందర్భంగా కార్మికులు అంబేద్కర్ ఫోటో పెట్టి ఆయన చేసిన త్యాగాలను కమ్యూనిస్టులు గుర్తు చేసుకోవాలని దళిత రత్న జాతీయ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం మీడియా సమావేశంలో సత్యనారాయణ మాట్లాడుతూ మన దేశంలో పనిచేస్తున్న కార్మికులకు పని గంటలు 12 నుంచి తగ్గించాలని 1942 నవంబర్ 27న ఢిల్లీలో తన అధ్యక్షతన నిర్వహించిన నాలుగో భారత కార్మిక సభలో అంబేద్కర్ తొలిసారి ప్రతిపాదించారని,1923 నాటి కార్మికుల పరిహార చట్టం, ప్రస్తుత ప్రయోజనాల చట్టం 1943 నాటి కర్మాగారాల చట్టాలలో కార్మికులకు అనుకూలంగా సవరణలు తీసుకొచ్చేందుకు వివిధ స్థాయిలో అంబేద్కర్ చర్యలు చేపట్టారని అన్నారు. పరిశ్రమలలో రోజుకు 12 గంటల పని విధానాన్ని వ్యతిరేకించి, బ్రిటన్ తరాలలో వారానికి 48 గంటలు పని విధాన్ని తీసుకొచ్చారు. కార్మికులకు ప్రయోజనం కోసం అంబేద్కర్ ఇస్తూ వచ్చిన నిబంధనలు 8 గంటలకు తగ్గింపు, లింగ బేధం లేకుండా సమాన పనికి సమాన వేతనం, వేతన చెల్లింపు చట్టం, కనీస వేతనాలు చట్టం, ఉద్యోగుల వేతన సవరణ చట్టం, భారత కర్మగారాల చట్టం, భారత కార్మికుల చట్టం, కార్మికుల పరిహార చట్టం, రక్షణ చట్టం, ప్రసూతి ప్రయోజనాల చట్టం, కార్మిక రాజీనామా (ఈఎస్ఐ) చట్టం, మహిళలు, బాల కార్మికుల రక్షణ చట్టం, బొగ్గు గనుల కార్మికుల భవిష్య నిధి, బోనస్ చట్టం, మహిళా కార్మికుల సంక్షేమ నిధి, బోనస్ చట్టం, బొగ్గు గనులలో భూగర్భంలో మహిళల నియామకంపై నిషేధం పునరుద్ధరణ, వేతనంతో కూడిన సెలవులు, సామాజిక భద్రత, కార్మికుల కోసం పార్టీ పెట్టిన తొలి భారతీయ నాయకుడు ఆయనే. 1936 ఆగస్టులో అంబేద్కర్ ఇండిపెండెంట్ లేబర్ పార్టీ (ఐఎల్ పి) ని స్థాపించారు. తనది కార్మికుల పార్టీ అని ఐఎల్ పి ప్రకటించుకుంది. ప్రభుత్వ ,ప్రైవేటు అసంఘటిత కార్మికులందరికీ ఎన్నో హక్కులు, భద్రతను కల్పించింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. కాబట్టి మేడే వేడుకలలో ఆయన చిత్రపటానికి పెట్టి, కార్మిక ప్రయత్నాలకు ఆయన చేసిన కృషి గురించి కమ్యూనిస్టులు కార్మికులకు తెలపాలని కోరారు.

# హస్తం గుర్తుకు ఓటు వేయండి



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధి లోని హాఫీజ్ పెట్ డివిజన్ మైత్రి నగర్ నందు హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ వి.పూజిత జగదీశ్వర్ గౌడ్ , శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,నాయకులు,కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ప్రజల మధ్యన ఉండి వారి సమస్యలను పరిష్కరించే కాంగ్రెస్ పార్టీ నాయకులు చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి .డాక్టర్.జి.రంజిత్ రెడ్డి కి సంపూర్ణ మద్దతుగా నిలవాలని,శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని, ప్రజా స్వామ్య విలువలు కలిగిన కాంగ్రెస్ పార్టీ కీ ప్రజాపాలన నూ చూసి ప్రభుత్వం కి ప్రచార కార్యక్రమం లో ప్రజలు బ్రహ్మ రథం పదుతున్నారు అని ఈ సందర్భంగా ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ క్రియాశీలక నాయకులు , కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

## కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**నాంపల్లి, అక్షిత న్యూస్:**



మండల కేంద్రంలోని సోమవారం స్థానిక నక్క సునంద ఫంక్షన్ హాల్ లో మండల పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు నియోజకవర్గం ఇన్చార్జి పంపు రాజు గౌడ్ నాంపల్లి మండల ఇన్చార్జి ఉదయ్ రెడ్డి ఆధ్వర్యంలో దిశా నిర్దేశం గురించి వివరించడం జరిగింది. ఇందులో భాగంగా భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి చేయి గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నాంపల్లి మండలంలో ప్రతి ఒక్క కార్యకర్త చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా అహర్నిశలు కష్టపడి అధిక గెలిపించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పిటిసి ఏవీ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఏ రెడ్డ రఘుపతి రెడ్డి, మండల నాయకులు పూల వెంకటయ్య, నాంపల్లి మాజీ సర్పంచ్ కుంభం కృష్ణారెడ్డి వైస్ ఎంపీపీ పానుగంటి రజిని వెంకన్న గౌడ్, సింగిల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, పెద్దిరెడ్డి రాజు, సంజీవరెడ్డి, గజ్జల శివారెడ్డి, శీలం జగన్మోహన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు కొమ్ము బిక్షం, మండల టౌన్ అధ్యక్షులు పానుగంటి వెంకటయ్య, దామెర మాజీ సర్పంచ్ దామెర యాదగిరి, సుంకి శాల మాజీ సర్పంచ్ కలకొండ దుర్గయ్య, గాదపాక రాజు, మండల కోఆర్డినేటర్ కంశెట్టి యాదయ్య, ముమ్మిడి కృష్ణారెడ్డి, నాగరాజు, గ్రామాల మాజీ సర్పంచులు ఎంపిటిసిలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోసపూరిత హామీలను నమ్మవద్దు

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల మోసపూరిత హామీలను నమ్మి మరొకసారి మోసపోవద్దని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉంటేనే దేశం భద్రంగా ఉంటుందని ఇతర పార్టీల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. సోమవారం నాడు రాయపర్తి మండలంలోని తిరుమలాయపల్లి కొండూరు మైలారం గట్టికల్లు పెరికేడు రాయపర్తి గ్రామాలలో ప్రచారాన్ని నిర్వహించిన ఆరూరి రమేష్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను అధిక మెజారిటీతో గెలిపించి మోడీకి మద్దతు తెలుపాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే రకాలైన సంక్షేమ పథకాలను గురించి వివరించి దేశం శత్రు దేశాల దాడులను కుట్రలను ఎదుర్కోవాలంటే కేంద్రంలో మోదీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ఉండాలని అందుకు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు రాయపర్తి బీజేవైఎం నాయకులు ఈ సందర్భంగా ఆరూరి రమేష్ ను సత్కరించారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, పాలకుర్తి నియోజకవర్గ బిజెపి ఇంచార్జీ లేగ రాంమోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు, రాజేశ్వర్ రావు,అసెంబ్లీ కన్వీనర్ శ్రీమాన్,రాయపర్తి మండల అధ్యక్షుడు రవి, జనరల్ సెక్రటరీ నవీన్,మహిళా మోర్చ అధ్యక్షురాలు హేమ పార్లమెంట్ మండల ఇన్చార్జి అనిల్, బీజేవైఎం కన్వీనర్ శ్రవణ్, ప్రభాకర్, యాదగిరి జనార్ధన్ సుధాకర్ అనిల్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద వివాహానికి చేయూతనిచ్చిన పారుపాటి శ్రీనివాసరెడ్డి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని సన్నూరు గ్రామానికి చెందిన నిరుపేద దంపతులు ఆరెల్లి బొందాలు-పద్మల కుమార్తె ఉష (మానసిక వికలాంగురాలు) వివాహం సందర్భముగా ఎస్.ఆర్.ఆర్. ఇన్ఫ్రా ఎం.డి పరుపాటి శ్రీనివాసరెడ్డి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. గ్రామస్తులు అడగ్గానే స్పందించి, నిరుపేద కుటుంబానికి నేను అండగా ఉంటానని గ్రామస్తులు, బంధుమిత్రుల సమక్షంలో వారి తరపున ఆర్థిక సహాయాన్ని బిల్లా వెంకట్ రెడ్డి చేతుల మీద వారికి అందించారు. వారి సహాయానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపి, ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ సారయ్య, మంద యాకన్న, బంధుమిత్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల సమస్యలపై పోరాడే జాహంగీర్ ని గెలిపించండి

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండల కేంద్రంలో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సిపిఎం అభ్యర్థి ఎండి జాంగిరి గెలుపుని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ నిరుద్యోగులకు ఆశ కల్పించి పది సంవత్సరాలు మోసగించిన బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించాలని అధికారంలోకి రాకముందు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మభ్యపెట్టిన బిజెపి ఓడించాలని నిరుద్యోగులు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతా ఉన్నారని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన తెలిపారు. నిరుద్యోగ సమస్య రూపు మార్చాలంటే పోరాడే ఎర్రజెండా అభ్యర్థి కామ్రేడ్ ఎండి జహంగీర్ ని గెలిపించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న శంకర్ వెంకటయ్య లక్ష్మయ్య పాల్గొన్నారు.



# మీ బిడ్డను ఆశీర్వదించండి

-పార్టీలకతీతంగా పని చేశా

-గిట్టుబాటు ధర కోసం పార్లమెంట్ లో కొట్లాడా

-నాపై బయటి వ్యక్తిని పోటీకి పెట్టారు

-ఖమ్మం డిఆర్డీఏ కూరగాయల మార్కెట్ లో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారం



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

నేను ఖమ్మం జిల్లా రైతు బిడ్డను మీ వాడిని ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి ఇక్కడే రూ 3లకు రోజు కూలీగా పని చేసినోడిని.మీలో ఒకడిగా ఉంటూ మీ కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ అండగా ఉంటున్న తనని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం డిఆర్ డీఏ వద్ద ఉన్న కూరగాయల సముదాయాన్ని సోమవారం ఉదయం సందర్శించి కూరగాయల రైతులను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీలకతీతంగా పనులు చేసిన తనను దీవించాలన్నారు.ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎప్పుడూ అందరికీ అందుబాటులో ఉండి ఏ కష్టమొచ్చినా ఆదుకునే తనను ఈ ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ కు పంపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు.తన మీద బయటి నుంచి తీసుకువచ్చి పోటీకి పెట్టారని తాను మీ వాడినని జిల్లా బిడ్డనని పేర్కొన్నారు.రెండు సార్లు పార్లమెంట్ కు పంపితే పార్లమెంట్ సాక్షిగా జిల్లా గొంతుకనై కేంద్రంతో కోట్లాడి నిధులు తెచ్చి ఎంతో అభివృద్ధి చేశానని చెప్పారు. మళ్లీ ఆశీర్వదించి, పార్లమెంట్ కు పంపాలని కోరారు. రైతు బిడ్డను కనుకనే కేంద్రం రైతు వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చినప్పుడు పార్లమెంట్ సాక్షిగా అడ్డుకున్నానని చెప్పారు. వాటిని వెనక్కి తీసుకునేంత వరకు కేంద్రంతో కొట్లాడానని తెలిపారు. రైతుకు కనీస గిట్టుబాటు మద్దతు ధర కోసం పార్లమెంట్ ను స్తంభింపజేసినట్లు తెలిపారు.క్షేత్ర స్థాయిలో గడప గడపకు వెళ్లి తలుపు తట్టి కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు తోట రామారావు మోరంపూడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కురుమ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం

## రాహుల్ గాంధీ అభినవ పూల, అంబేద్కర్ వారసుడు టీపీసీసీ కాంపెయిన్ కమిటీ చైర్మన్ మధు యస్కి గౌడ్



**ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి**

రాహుల్ గాంధీ అభినవ పూలే అని, అంబేద్కర్ వారసత్వాన్ని కొనసాగిస్తూ.. దేశంలోని 90శాతం పేద వర్గాలకు సామాజిక న్యాయం జరగాలన్న. లక్ష్యంతో పోరాడుతున్నారని టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. కురుమ కులస్థులు ఆత్మీయ సమ్మేళనం సోమవారం గాంధీ భవన్ లో జరిగింది.మధు యస్కి తో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా మధు యస్కి మాట్లాడుతూ. సామజిక న్యాయం పాటించటం కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందన్నారు. దేశం లో 90% పైగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతుందని, వారికి న్యాయం జరగాలంటే కులగణన చేపట్టాలన్నది కాంగ్రెస్ ప్రధాన డిమాండ్ అన్నారు. రిజర్వేషన్స్ ఎత్తి వేయాలన్న కుట్ర తో బీజేపీ.. తమకు 400 సీట్లు ఇవ్వాలంటుందని విమర్శించారు. తెలంగాణ ఏర్పడితే పేద వర్గాలకు మెలు జరుగుతుందని అందరూ భావించరాని, కానీ కెసిఆర్ కుటుంబం ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు అన్యాయం చేసిందన్నారు. కులాల మధ్య చిచ్చు పెట్టారని ఆరోపించారు. వారి కుటుంబమే దోచుకొని బాగుపడిందన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ బీసీ లకు సామజిక న్యాయం చేయాలన్న లక్ష్యం తో బీసీ కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ప్రోత్సాహస్తున్నారన్నారు. పదవులు శాశ్వతం కాదని, పదవి లో ఉన్నప్పుడు తమ వర్గాలకు న్యాయం చేయాలన్నారు.




## ఎమ్మెల్సీ ఎన్నికల్లో నన్ను గెలిపించడానికి పట్టభద్రులు సిద్ధంగా ఉన్నారు ...మల్లన్న

**వరంగల్, అక్షిత బ్యూరో:**

హనుమకొండ హరిత హెూటల్లో ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న తో ఎన్నికల సన్నాహక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ జరగబోయే పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించి తీరుతుందన్నారు గత ప్రభుత్వం ఉద్యోగస్తులను గాని నిరుద్యోగులను పట్టించుకున్న పాపాన పోలేదు నిరుద్యోగులు పట్టబదులందరూ కూడా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అల్వాల కార్తీక్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భీమ వినయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్త వరుణ్ బాబు రవీందర్ ఇతరులు పాల్గొన్నారు.



# జన్ను షెడ్రేక్ సేవలు అభినందనీయం



**వరంగల్, అక్షిత బ్యూరో:**

నగరంలోని దేశాయిపేటకు చెందిన జన్ను షెడ్రిక్ సేవలు మరువలేనివని ప్రముఖులు తెలిపారు. ఆదివారం వారి ముప్పై సంవత్సరాల వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను ప్రముఖులు కొనియాడారు దేశాయిపేటలో తనకున్న భవనాన్ని పేద ప్రజల విద్య నిమిత్తం కిరాయి లేకుండా ఇచ్చినట్లు పేర్కొన్నారు అదే కాకుండా లోని స్మశాన వాటిక కొరకు ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని స్థానిక ప్రజలతో కలిసి సంపాదించడంలో కీలకపాత్రను పోషించినట్లు వారు పేర్కొన్నారు తండ్రిగా తన పిల్లల్ని విద్యాభ్యాసం క్రమశిక్షణ గలవారీగా పెంచుతూ పలు సామాజిక కార్యక్రమాల్లో ప్రజల సేవలో పాల్గొనే విధంగా ప్రోత్సహించినట్లు వివరించారు కరోనాసమయంలో సేవలు అందించినట్లు వైద్య శిబిరాలు నిర్వహించినట్లు వారి పెద్ద కుమారుడు దళిత రత్న జన్ను పరంజ్యోతి ఓయాసిస్ పాఠశాల పెట్టీ మంచి విద్యను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారి బంధువులు స్నేహితులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులకు ప్రశంస పత్రాలు

**చేర్యాల,ఏప్రిల్ 29 అక్షిత ప్రతినిధి:**

జపాన్ కరాటే షోటో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఈనెల 27 మరియు 28 తేదీలలో కేరళ రాష్ట్రంలోని కొల్లం టౌన్ లో చిల్డ్రన్స్ పార్కు ఆశ్రమంలో జాతీయస్థాయి సెమినారు నిర్వహించగా ఇందులో తెలంగాణ నుండి సెన్సాయి ఎంఎస్ పాషా ఆధ్వర్యంలో టీం నుండి 8 మంది కరాటే క్రీడాకారులు పాల్గొని విశేష ప్రతిభ కనబరిచి, జపాన్ సెన్సాయి మినిస్ట్రీ ఆఫ్ జపాన్ యొక్క ఇన్స్ట్రక్టర్ సెన్సాయి 'ఇనాడా 'చే, పాషా టీం ప్రశంస పత్రములను అందుకోవడము జరిగింది. ఇందులో హైదరాబాద్కు చెందిన జే. నాగరాజు, సిద్దిపేట జిల్లాకు చెందిన చొప్పరి ఎల్లదాసు, విజ్జగిరి ప్రభాకర్, చింతల మల్లేశం, పొన్నబోయిన నవీన్, అలాగే చిల్డ్రన్స్ స్థాయిలో జె.లోకేష్, సిహెచ్ రిషిత్ పాల్గొని విశేష ప్రతిభా కనబరిచి నేషనల్ లెవెల్ సెమినార్ కు చెందిన ప్రశంసా పత్రాలను అందుకోవడం జరిగిందని తెలంగాణ జపాన్ కరాటే చోటు ఫెడరేషన్ చీఫ్ మరియు టీం కోచ్ ఎంఎస్ పాషా తెలిపారు. ఈ సందర్భంగా జపాన్ సెన్సాయి నినాడా పాషను అభినందించారు. ఈ క్రీడా కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుండి 600 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.



# ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థికి ఎమ్మార్పీఎస్ టీఎస్ మద్దతు

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆధ్వర్యంలో ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి ని మర్యాధపుర్వకంగా కలిసి మద్ధతు ప్రకటించిన ఎమ్మార్పీఎస్ టియస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు తో పాటు ఖమ్మం పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల అధ్యక్షులు మండల నాయకులు కలిసి ఖమ్మం జిల్లా తరపున కాంగ్రెస్ పార్టీకి మా మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షుడు లంక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వస్తే 100 రోజుల్లో వర్గీకరణ చేస్తానని బిజెపి మాట తప్పి మాదిగలను మోసం చేసిందని ఈ ఎలక్షన్లో చిత్తుచిత్తుగా ఓడిస్తామన్నారు. పొంగులేటీ క్యాంప్ ఆఫీస్ ఇంచార్జీ తంబూరు దయాకర్ రెడ్డి ఎమ్మార్పీఎస్ కు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కుక్కల శ్రీను మాదిగ బూరుగడ్డ వెంకటేశ్వర్లు మాదిగ చారి శ్రీరామ్ హరీష్ మేకల వెంకటేశ్వర్లు పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి మేళ్లచెరువు నాగేశ్వరావు మహిళా మండలి జిల్లా అధ్యక్షురాలు మేళ్లచెరువు నాగమణి సీనియర్ నాయకురాలు ఉప్పెల్లి నరసమ్మ ముదిగొండ మండల ఇన్చార్జి కుర్రి నరసింహ రూరల్ మండల అధ్యక్షులు వెంకటనారాయణ టౌన్ నాయకులు కస్తాల శ్రీనివాస్ తదితురులు పాల్గొన్నారు.

# విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకుల ప్రచారం

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా శేరిలింగంపల్లి అసెంబ్లీ పరిధిలో గల మియాపూర్ డివిజన్ కృష్ణ సాయి కాలనీ లో 212,13,215, బూతు నెంబర్ బిజెపి నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ ఇంటింటికీ వెళ్లి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని , బీజేపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ దేశమంత బిజెపి వైపు ప్రధాన మంత్రి నరేంద్ర మోది నాయకత్వం ను కోరుకుంటున్నారు అని ఆదిశగా చేవెళ్ళలోకసభ అభ్యర్థి కి మద్దతుగా మన ఓటు కొండా విశ్వేశ్వరరెడ్డి వైపుగా మన ఓటు వేసి మోది నాయకత్వం ను బలపర్చాలని అవగాహన కల్పిస్తూ వినూత్నంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో శక్తి కేంద్రం ఇన్చార్జిలు బూత్ అధ్యక్షులు మల్లేష్, రాము, నరేష్, హరీ, అజిత్, రామ్ రెడ్డి పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ను వీడి బిజెపిలో చేరిన పలువురు

**అక్షితన్యూస్ ఘట్కేసర్ సోమవారం 29**

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ కాచావని సింగారం లో సుప్రభాత్ టౌన్షిప్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి ఆహ్వానం మేరకు సోమవారం అల్పాహార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి మాజీ మంత్రివర్యులు ఈటెల రాజేందర్ పాల్గొన్నారు కాచివాని సింగారం గ్రామ మాజీ సర్పంచ్ కొంతం వెంకట్ రెడ్డి బి ఆర్ఎస్ పార్టీ ని విడి బిజెపి పార్టీలో చేరారు. చౌదరిగుడా గ్రామానికి చెందిన నాగరాజు వారి బృందం ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈటల రాజేందర్ బీజేపీ అవలంబిస్తున్న విధానాలు తమని ఆకర్షించడంతో రాజకీయాల్లో ఉండి ప్రజా సేవ చేయాలనే పార్టీలోకి వచ్చామని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి మండల అధ్యక్షుడు ప్రవీణ్ రావ్ కౌన్సిలర్ గొంగళ్ళ మహేష్ స్థానిక బిజెపి నాయకులు మండల గ్రామ శాఖ అధ్యక్షులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు...

# పోలింగ్ స్టేషన్లలో మౌలిక సదుపాయాల కల్పన







**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని పోలింగ్ స్టేషన్లను సోమవారం మునిసిపల్ కమీషనర్ ఎండి.యూసుఫ్ మౌలిక సదుపాయాల కల్పించేందుకు పరిశీలించారు. పట్టణంలోని మండల పరిషత్ఆవరణలోని నాలుగు పోలింగ్ స్టేషన్లను, గాంధీ పార్కు ప్రాధమికొన్నత పాఠశాల తదితర స్టేషన్లచూసి కొన్నింటిలో విద్యుత్ సౌకర్యం, టాయిలెట్స్ లేవని గమనించామని వాటిని ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఈ నెల 24నుండి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సెలవులుండటంతో వాటిని హ్యాండ్ ఓవర్ చేసుకున్నామని ఆయన అన్నారు. ఎన్నికలకు రెండు రోజులు అన్ని సౌకర్యాలు పూర్తి చేస్తామని తెలిపారు. ఆయన వెంట సీనియర్ అసిస్టెంట్లు శంకర్, భరద్వాజ్, జెఏలు పోషయ్యలున్నారు.

# ఈటెల ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి

## తెలంగాణ మాదిగ దండోరా రాష్ట్ర అధ్యక్షులు తిరుమలేష్ మాదిగ పిలుపు



**మల్కాజ్ గిరి, అక్షిత ప్రతినిధి :**

మల్కాజ్ గిరి నియోజక వర్గ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ మాదిగ దండోరా రాష్ట్ర అధ్యక్షులు, అరుంధతి ఫౌండేషన్ చైర్మన్, సామాజిక తత్వవేత్త అమరారపు తిరుమలేష్ ఓటర్లను కోరారు. హయత్ నగర్ లోని కొలను శివారెడ్డి కాలనీలో ఈటెల సతీమణి ఈటెల జమునతో కలిసి విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపినే దేశానికి శ్రీ రామ రక్ష ఎలాగో దేశానికి మోడీనే రక్షణ కవచంగా నిలిచారని అన్నారు. పేద బడుగు బలహీనవర్గాలకు చెందిన వ్యక్తి అయినటువంటి ఈటెల రాజేందర్ ను చట్ట సభలోకి పంపినట్లయితే మన ప్రాంతం అభివృద్ధి దిశగా పయనిస్తోంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర నాయకురాలు శ్రీమతి పాదూరి కరుణ, మాన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, మన్సూరా బాద్ మహిళా మోర్చ అధ్యక్షురాలు పోరెడ్డి కవితారెడ్డి , పారంద సాయి,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రఘువీర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపు ఖాయం

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్నా కైలాస్ నేత

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి భారీ మెజార్టీతో విజయం ఖాయమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్నా కైలాస్ నేత అన్నారు. సోమవారం మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో కైలాస్ మాట్లాడుతూ నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి భారీ మెజార్టీ ఖాయమని, నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ పూర్తిగా ఉనికి కోల్పోయిందని, బిజెపి అడ్రస్ గల్లంతవుతుందని కాంగ్రెస్ పార్టీని ప్రజలందరూ ఆదరిస్తున్నారని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని తెలిపారు. బీఆర్ఎస్ రాష్ట్రంలో బీజేపీతో కుమ్మక్కై కేసీఆర్ కూతురైన కల్వకుంట్ల కవిత కోసం ఐదారు స్థానాల్లో డమ్మి అభ్యర్థులను నిలిపి బిజెపికి సపోర్ట్ చేస్తున్న పరిస్థితి మనందరం చూస్తాన్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటిలను అమలు చేస్తున్న విధానాలకు ప్రజలందరూ ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించడం కోసం ఎదురు చూస్తూ ఉన్నారని తెలిపారు. జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎన్.ఉత్తంకుమార్రెడ్డి, ఎమ్మెల్యే బిఎల్ఆర్, డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ సారధ్యంలో మిర్యాలగూడలో అత్యధిక మెజార్టీ ఖాయమన్నారు. సమావేశంలో మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లగొండ పార్లమెంట్ ఇంచార్జ్ నర్సింగ్ వెంకటేశ్వర్లు, ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ పార్లమెంట్ ఇన్చార్జి మెరుగు శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆవుల బక్కరెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, ఐఎన్టియుసి పట్టణ అధ్యక్షులు చాంద్ పాషా, సీనియర్ నాయకులు అజయ్ పాల్గొన్నారు.

